# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 14-04-2024 | సంపుటి: 17 | సంచిక: 34 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిధులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఇండియన్ గేమర్‌లతో మోదీ చిట్‌చాట్

సరికొత్త శకానికి నాంది పలికిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఏప్రిల్13: భారత దేశంలోని ప్రముఖ గేమర్లతో ప్రధాని మోదీ చిట్ చాట్ నిర్వహించారు. ప్రముఖ గేమర్లు అనిమేష్ అగర్వాల్, మిథిలేష్ పాటంకర్, పాయల్ ధరే, మిగతా 2లో..

## గతంకన్న ఈసారి కాంగ్రెస్‌కి ఎక్కువ సీట్లు వస్తాయి

తమిళనాడు, కేరళలో కూటమిదే విజయం

కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం



న్యూఢిల్లీ,ఏప్రిల్13: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఎక్కువ సీట్లు వస్తాయని, 2019 ఎన్నికల తో పోలిస్తే 2024లో సీట్లు పెరుగుతాయని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం శనివారం మిగతా 2లో..

# ఇజ్రాయెల్‌పై లెబనాన్ దాడి..

## గగనతలంలో డ్రోన్లు, రాకెట్ల ధ్వంసం

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత

ఇజ్రాయిల్ నౌకను సీజ్ చేసిన ఇరాన్మధ్యప్రాచ్యంలో గందరగోళ పరిస్థితులు

ఇజ్రాయిల్ కి చెందిన కంటైనర్ షిప్‌న స్వాధీనం

ఇజ్రాయిల్ నౌకలో 17 మంది భారతీయ సిబ్బంది

ముందస్తు విడుదల కోసం ప్రయత్నిస్తున్న భారత్



లెబనీస్,ఏప్రిల్13: ఓ వైపు హమాస్ తో పోరాడుతున్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఇరాన్ తో కూడా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోజు రోజుకీ ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. దీంతో వ్యవహారం యుద్ధం దాకా చేరింది. ఇరాన్ త్వరలో ఇజ్రాయెల్ పై దాడి చేసే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే హెచ్చరించింది. కాగా, ఇజ్రాయెల్ పై లెబనాన్ దాడి చేసిందనే వెలువడ్డాయి. లెబనాన్ నుంచి ఉత్తర ఇజ్రాయెల్ వైపు డజన్ల కొద్దీ రాకెట్లు ప్రయోగించబడ్డాయి. ఇందుకు సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. అయితే ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఈ రాకెట్లను గగనతలంలో ధ్వంసం చేసింది. దాడి గురించి ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ( మాట్లాడుతూ.. రాకెట్ దాడికి కొద్దిసేపటి ముందు ఉత్తర ఇజ్రాయెల్‌లో హెచ్చరిక సైరన్‌లు మ్రోగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాతే ఈ దాడి జరిగింది. లెబనీస్ భూభాగం నుంచి వస్తున్న మిగతా 12లో..

## మానుకోట ప్రజలు ఎటువైపో..!

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ (మానుకోట) ఎంపీ స్థానం నుండి ఏ జెండా ఎగురుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. గత మూడు పర్యాయలలో ఒకసారి కాంగ్రెస్, రెండు సార్లు బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, బిఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, బిజెపి నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్ లు బరిలో ఉన్నారు. కానీ 223లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాలకు గాను ఆరు స్థానాలను ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ గెలుచుకోవడం జరిగింది. మిగిలిన ఒక్కస్థానాన్ని బిఆర్ఎస్ గెలిచింది. కానీ గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

ఎవరిని ఆదరించేనో ?

- అధికార పార్టీకి అండగానా...!
- ప్రతిపక్ష పార్టీకి మద్దతుగానా..!
- ఒక పర్యాయం కాంగ్రెస్
- రెండు పర్యాయాలు బిఆర్ఎస్‌కు
- పట్టం కట్టిన ఓటర్లు
- 6 అసెంబ్లీ స్థానాల్లో హస్తం గెలుపు
- ఒక్క ఒక్క సీటు గెలిచిన బిఆర్ఎస్
- ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరిక
- ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు
- ఖరారు

ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 7 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు 685897 ఓట్లు, బిఆర్ఎస్ కు 443910 ఓట్లు, బీజేపీకి 34431 ఓట్లు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కొంత ఓటు బ్యాంక్ ప్రభావం చూపే అవకాశం లేక పోలేదు. 1957లో జనరల్ స్థానంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ఏర్పాటు కాగా, 2 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. 1967లో మహబూబాబాద్ యంపి మిగతా 12లో..







# దేశవ్యాప్తంగా సర్వత్రా అందరిలో ఆసక్తి

## నేడు బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసే అవకాశం

'విక్షిత్ భారత్' రోడ్‌మ్యాప్ ఎన్నికల ఎజెండా

కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన

సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్

మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం

న్యూఢిల్లీ,ఏప్రిల్13: సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని మిగతా 2లో..



## తెలంగాణ రాజకీయాలను భ్రష్టుపట్టించిన కేసీఆర్

- ఫోన్ ట్యాపింగ్ చేసి.. సవాళ్లు విసురుతారా
- తప్పులను కప్పిపుచ్చుకుందామంటే కుదరదు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరిక
- కేటీఆర్ పిచ్చి పీక్‌స్టేజికి వెళ్లింది
- సవాళ్లతో జనాలను బురిడీ కొట్టించలేరు
- ఘాటుగా స్పందించిన ఆది శ్రీనివాస్

మహబూబ్‌నగర్,ఏప్రిల్13: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న వ్యవహారంలో తవ్వేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ చేస్తున్న సవాళ్లపై తీవ్రంగా స్పందించారు. మిగతా 12లో..




## ఎన్డీఏ పాలనలో ప్రమాదకరస్థాయికి భారతదేశం

అభద్రతా భావంతోనే జీప్ దుశ్చర్యలు

ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు.

సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు




ఖమ్మం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి. గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ (ఎం), ఇండియా కూటమి ముందుకెళ్తుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకరస్థాయికి మోడీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్య స్వభావమే పూర్తిగా మారిపోతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓ ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు, వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ మిగతా 12లో..

## బీఆర్ఎస్‌లో ఎక్కువ మంది ఇతర పార్టీల నుంచి వచ్చినవాళ్లే

ఇతర పార్టీల్లో గెలిచిన వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా ?

కేటీఆర్‌పై బీజేపీ నేత మురళీధర్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్13: టీవీ9 క్రాస్ ఫైర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ నేత మురళీధర్‌రావు కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీకి పోటీ చేసేందుకు అసలు అభ్యర్థులే లేరని, బీఆర్ఎస్ నేతలను ఎత్తుకెళుతున్నారని విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. బీఆర్ఎస్‌లో ఎక్కువ మంది ఇతర మిగతా 12లో..



## కేటీఆర్ అభినవ గోబెల్స్‌లాగా అయ్యారు

నన్ను బీఆర్ఎస్‌లోకి రమ్మని ఇబ్బంది పెట్టారు

ఇంకా అధికారంలోనే ఉన్నానని కేటీఆర్ అనుకుంటున్నారు

కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్13: కేటీఆర్ అభినవ గోబెల్స్ లాగా అయ్యారని కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నన్ను బీఆర్ఎస్ లోకి రమ్మని ఇబ్బంది పెట్టారని, నా ఫోన్ ట్యాపింగ్ అయిందని కంప్లైంట్ ఇవ్వగానే కేటీఆర్ కి పూనకం వచ్చిందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం నేను ఫిర్యాదు ఇస్తే పరువునష్టం ఎలా అవుతుంది? అని ఆయన ప్రశ్నించారు. ఇంకా అధికారంలోనే ఉన్నానని కేటీఆర్ అనుకుంటున్నారని, కేటీఆర్ ఇచ్చిన మిగతా 12లో..

# మద్దతు ధరకే ధాన్యం కొనుగోళ్లు

దళారుల ప్రచారాలను రైతులు నమ్మొద్దు

## పౌరసరఫరాల శాఖ కమిషనర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్13: రైతుల బాగుకోసం ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తూనే ఉందని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల మాట నమ్మవద్దన్నారు. 2350 నుంచి 2900 వరకు ధాన్యం కొనుగోలు క్వింటాలుకు ధర పెట్టి కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎమ్ఎస్‌పీ కంటే ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు రాష్ట్రంలో జరుగుతుందని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఫీల్డ్ విజిట్ చేయబోతున్నామన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. గతనెల 25వ తేది నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని.. 7149 కేంద్రాల్లో కలిపి 1.87 ఎల్ఎంటీ ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు అత్యధికంగా నిజామాబాద్‌లో 1లక్ష ఎల్ఎంటీ, కామారెడ్డిలో 11వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. ధాన్యం

# అయితే మోడీ.. తప్పితే ఈడీ

పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు

- పెట్రో, డీజిల్ ధరలు పెంచారు
- పార్టీలో చేరకుంటే కేసులతో బెదరింపులు
- ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి
- తొలిసారి ఘాటు విమర్శలకు దిగిన కెసిఆర్
- దళితబంధు ఇవ్వకుంటే సచివాలయం ముందు ధర్నా
- లబ్ధిదారులతో కలసి తానే ఆందోళనకు దిగుతా
- ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి
- మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మోసం చేస్తారు జాగ్రత్త
- ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి
- చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పిలుపు
- తులం బంగారం ఏడ పోయింది?
- ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయరు?
- ప్రజలను మోసంచేసే కాంగ్రెస్ పట్ల అంకుశం కావాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధిచెప్పాలి



## చేవెళ్ల వేదికగా కేసీఆర్ పిలుపు

చేవెళ్ల,ఏప్రిల్13: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ.. మిగతా 2లో..

## మాల మహానాడు మండల అధ్యక్షుడుగా తోకల రమేష్



ప్రజాజ్యోతి ఏప్రిల్ 13 (చెన్నూరు)

తెలంగాణ మాల మహానాడు చెన్నూరు మండల అధ్యక్షుడుగా తోకల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేష్ రమేష్ కు నియామక పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ, తనకు ఇచ్చిన ఈ భాద్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ, తమ హక్కులకై పోరాడుతూ మాలల బలోపేతానికి కృషి చేస్తానని, మహనీయుడు అంబేద్కర్ ఆశయసాధనకై ఆయన చూపిన బాటలో నడుస్తామని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కుంబాల రాజే ష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి మల్లన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధూకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దమ్మ నారాయణ, చెన్నూరు మండల నా యకులు తిరుపతి, సమ్మయ్య, సారయ్య, సురేందర్, మొగిలి, స్వామి పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



నేరడిగొండ ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి ):

మండలంలోని కొరటికల్ గ్రామ సమీపంలో జాతీయ రహదారి 44 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు, ఎస్సై కథనం ప్రకారం బొలెరో వాహనంలో కర్ణాటక నుండి ఉత్తర ప్రదేశ్ వెళు తున్న యూపీ కి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు వాహనం సవ్య దిశలో వెళ్తుండగా, అపసవ్య దిశలో నేరడిగొండ నుండి కోర్టికల్ వైపు వస్తున్న ట్రాక్టర్ ట్రాలీని అతివేగంగా ఢీ కొట్టి న ప్రమాదంలో బోలోరే వాహనాల్లో ఉన్న వ్యక్తులుకు తీవ్ర గాయాలయ్యాయని, గాయాలైన వారిలో కుమార్ సింగ్, ఐస్ కుమార్ సింగ్, నింబసింగ్ (మహిళ ), గుడియా,బిట్టు 12 లకు అతి తీవ్ర గాయాలు కాగా డాక్టర్ల సూచన మేరకు పరిస్థితి విషమిం చడంతో క్షతగాత్రులను హైదరాబా ద్ రిఫర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు, ట్రాక్టర్ పై ఉన్న వారికి ఎటువంటి గాయాలు కాలేదని, ఉత్తర ప్రదేశ్ కు చెందిన బొలెరో వాహన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.



## బీసీ చైతన్య యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

మందమర్రి , ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి) :

బీసీ చైతన్య యాత్ర ముగింపు సభను విజయ వంతం చేయాలని బీసీ ఐక్యవేదిక నాయకులు రంగు రాజేశం, పోలు శ్రీనివాస్ పిలుపునిచ్చా రు. శనివారం మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో వారు మాట్లాడారు. దేశాన్ని స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లు అయినప్పటికీ బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా నేటి ప్రభుత్వాలు అణగదొక్కుతున్నాయని అన్నారు. బీసీలను చైతన్యవంతం చేసేందుకు బీసీల హక్కుల కోసం ఏర్పాటు చేసిన చైతన్య రథయాత్ర సోమవారం సాయంత్రం మందమర్రి మార్కెట్ కు చేరుకుంటుందని, ఈ సందర్భంగా జరిగే సభను విజయవంతం చేయాలని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ మహాత్మ జ్యోతిబా పూలే వంటి మహనీయులు సూచించిన విధంగా రాజ్యాంగంలో బీసీలకు రావాల్సిన హక్కులను ప్రభుత్వంతో పోరాడి



సాధించుకోవాలని అన్నారు. ఈ దేశంలో సింహ భాగమైన బీసీలు రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగపరంగా అణచివేతకు గురవుతున్నారని వాటిని పొందేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రొఫెసర్ యాదగిరి వంటి ప్రముఖులు హాజరవుతారని ఈ ముగింపు యాత్రను విజయవంతం చేసేందుకు బీసీ ఎస్సీ ఎస్టీ లకు చెందిన ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వాసాల శంకర్, భీమనూరి శంకర్, దాసరి ఎల్లారం, గసిగంటి మల్లయ్య లు యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాజేశం, వ్యవస్థాపిత సభ్యులు కనుకుంట్ల మల్లయ్య, నాయకులు రామోజు కొండయ్య, సభ్యులు నామని ముత్తయ్య, పోలు శ్రీనివాస్, కదలి శ్రీనివాస్, జమాల్పురి నర్సోజి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు

### ఐదేళ్లలో బండి సంజయ్ గుడి-బడి తేలేదు

### ఉద్దెర మాటలతో కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చింది

### కొట్లాడి సాధించిన తెలంగాణను పదేళ్లు అభివృద్ధి చేసినం

### కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

హుస్నాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :

కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో బండి సంజయ్ ఒక్క గుడి-బడి, నవోదయ పాఠశాల తేలేదని బండి సంజయ్ కి యువకులు, విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా కేంద్రం నుంచి నైపుణ్యా భివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఉద్దెర మాటలతో అడ్డగోలు హామీలిచ్చి ఆరు గ్యారెం టీల అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిందని, ప్రజలను మాయచేసి మభ్యపెట్టిం దని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే 2001లో తెలంగాణ ఉద్యమం పుట్టిందని, 14 ఏళ్ళు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదులపై కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టు లను నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వ డం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని, పదేళ్ళలో 1.61లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, మరో 30 వేల ఉద్యోగాలకు గత ప్రభుత్వం పరీక్షలు కూడా నిర్వహించిందని తెలిపారు. సీమాంధ్ర పాలనలో తెలంగాణలో అనేక ప్రాంతాల్లో బొగ్గు ఉత్పత్తి అయితే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మాత్రం ఆంధ్ర ప్రాంతంలో నిర్మాణం చేయడం జరిగిందని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 26000ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కరెంటు కోతలు మొదలయ్యాయని అన్నారు. 2014 లో నేను ఎంపీగా గెలిచిన తర్వాత కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు, వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ మంజూరు



ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు. కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు..అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదన్నారు. ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.



చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిం దని అన్నారు. హైదరాబాద్ కు ఇతర రాష్ట్రాల వారు వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు నేర్చుకుని వచ్చి 30లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజా రిటీతో గెలిపించాలన్నారు. అనంతరం తెలంగాణ ఉద్య మకారుడు,రాజకీయ విశ్లేషకుడు ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అబద్దాలు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపె ట్టిందని అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా 15వేలు, మహిళలకు 4వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, ఐదు వందలకు సిలిండర్, రైతుకూలీలకు 12 వేలు వంటి హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు. ఐదేళ్ల కాలంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క గుడి బడి తేలేదన్నారు. 2014 నుంచి 2019 వరకు బోయినపల్లి వినోద్ కుమార్ గారు కరీంనగర్ కు స్మార్ట్ సిటీ ద్వారా వెయ్యి కోట్లు తెచ్చి అభివృద్ధి చేశారని, కరీంనగర్-కొత్తపల్లి రైల్వేలైన్ తీసుకువచ్చారని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా సమస్య లపై బండి సంజయ్ ఎన్నడూ మాట్లాడలేదని బండి సంజయ్ కి ప్రజల సమస్యలు పట్టవని పార్టీ కోసమే బండి సంజయ్ పని చేస్తారని పేర్కొన్నారు. పార్లమెంట్ లో ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతు ఉండాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ను ఎంపీగా గెలిపించాలని కోరారు. వినోదన్న ను గెలిపిస్తేనే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపిస్తుందని ఎమ్మె ల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు కొత్తలు తేలే దని కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేయడంతో పాటు అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసిన బోయినపల్లి వినోద్ కుమార్ నే గెలిపించాలన్నారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినబడాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా గెలవాలని ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు. పదేళ్ళలో బీజేపీ ప్రజలకు ఏం చేసిందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. కేంద్రంలో పదేళ్లు బీజేపీ అధికారంలో ఉందని ఈ పదేళ్ళలో బీజేపీ తెలంగాణలో నయాపైసా అభివృద్ధి చేయలేద న్నారు. ఐదేళ్లు బండి సంజయ్ ఎంపీగా ఉండి ఐదు రూపాయలు నిధులు తేలేదనిపార్లమెంట్ లో తెలంగాణ ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతు వినిపించాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ను ఎంపీగా గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, రాజకీయ విశ్లేషకులు వి.ప్రకాష్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ర శ్రీవారి,దరువు ఎల్లన్న, ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, విద్యార్థి నాయకులు యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం



నేరడిగొండ ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):

పార్లమెంట్ ఎన్నికల దృశ్య బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో, శనివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో, మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించామని, పార్టీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి బూత్ స్థాయి కమిటీ సభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాహుల్ గాంధీ, ఇచ్చినటువంటి



వాగ్దానాలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలని ప్రజల్లో అవగాహన కల్పించి అదిలాబాద్ జిల్లా పార్లమెంటు అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారని పేర్కొన్నారు, ఈ సమీక్ష సమావేశంలో, బోథ్,బజార్ హాత్నూర్, గుడిహాత్నూర్, సిరికొండ, ఇచ్చోడ, మండలాల నాయక ులు,బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి ప్రొపుల్చందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి, అనుపట్ల సంజీవ్, నియోజకవర్గంలోని పార్టీ అన్ని మం డ లాల ముఖ్యులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారని పేర్కొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం

### యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

### నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్ యాదవ్

హుస్నాబాద్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్ యాదవ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్ యాదవ్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో రాబోయే ఎన్నికల్లో తప్పని సారిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా చేసుకుని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన విధంగా బూత్ జోడో ద్వారా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం వెంటనే డోర్ టు డోర్ ప్రచారం మొదలు పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటిల గురించి విశృతంగా ప్రచారం చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని తిప్పి కొట్టి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రచారం వేగవంతం చేయాలని కోరారు. బీజేపీ చేస్తున్న విద్వేష రాజకీయాలు తిప్పి కొట్టి ప్రజలకు నిజానిజాలు తెలిసేలా కాంగ్రెస్ పార్టీ తరుపున పని చేయాలని సూచించారు. రాముడి పై అయోధ్య రామమందిరం ని అడ్డం పెట్టుకోని వచ్చే ఎన్నికలలో తమ ప్రచారం లో వాడుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్న బీజేపీ నాయకులను ఇంటికి



పంపించే వరకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని నియమించిన అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాంతల శివారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ చిదురాల సురేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు బోయిని నరేష్, లావుడ్య జవహర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మ్యాదరబోయిన శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శులు పోగుల కుమార్, బూరుగు సతీష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నవేని విద్యాసాగర్, చిగురు మామిడి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, సైదాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసరి రఘు, ఎల్కతుర్తి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్ , వరుకోలు సంతోష్, ముంజ శివ సాయి, మారుపాక గణేష్, కమల్, బోయిని వేణు, గట్టు ప్రశాంత్, రమేశ్ నాయక్, నగేష్, కూన విశ్వతేజ, చొక్కం గణేష్, తదితరులు పాల్గోన్నారు.లి

## మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో....పేద వృద్ధురాలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందచేత



మల్కాజిగిరి, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి):

మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యం లో ఓ పేద వృద్ధు రాలి అంత్యక్రియల కోసం రూ 18 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని అంద చేసిన వైనమిది. మౌలాలి డివిజన్ పరిధిలోని డివి టౌన్ షిప్‌లో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న లలిత (60) శుక్రవారం అర్ధ రాత్రి అనారోగ్యంతో మర ణించింది.సమాచారం అందుకున్న ‘ మానవ సేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు’ ఈ విషయాన్ని గ్రూప్ సభ్యులకు తెలి పారు. 22 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో శని వారం మృతురాలు లలిత అంత్యక్రియల నిమిత్తం రూ 18 వేలు ఆర్థిక సహాయాన్ని ఆమె కుమారుడి కి అంద చేశారు. ఈ సందర్భంగా మృతురాలు కుటుంబీకులు మానవ సేవే మాధవ సేవ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మానవసేవే మాధవ సేవ గ్రూప్ సభ్యులు కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ పాల్గొన్నారు.

## రంగనాయక సాగర్ భూ నిర్వాసితులను పట్టించుకోని ఎంపీ అభ్యర్థి

చిన్నకోడూర్, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):

మండల పరిధి పెద్దకోడూర్ గ్రామాలలోని రైతన్నలను ముంచిన మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, ప్రస్తుతం ఎంపీ అభ్యర్థి. గత రెండు రోజుల క్రితం పెద్దకోడూర్ గౌడ ఫంక్షన్ హాల్లో బి ఆర్ ఎస్. మీటింగ్ఏర్పాటు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి మన సిద్దిపేట మాజీ కలెక్టర్ వెంకట్రాం రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగింది .వెంకట్రాంరెడ్డి మిమ్మల్ని సూటిగా ఒకప్రశ్న అడుగుతున్నా అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్యామల సంతోష్ మాట్లాడుతూ రంగనాయక సాగర్ లో ప్రాజెక్టులో భూములు ఇచ్చిన రైతులందరినీ కడుపులో పెట్టి చూసుకుంటామని చెప్పారు. మా యొక్క రైతులకు సరైన నష్టపరిహారం అందలేదని మీ దగ్గరికి వస్తే ఏ ఒక్క రోజు కూడా మీరు మమ్మల్ని పట్టించుకోలేదు భూములు కోల్పోయిన రైతుల ఇంట్లో చదువుకున్న వాళ్ళు ఎవరైనా ఉంటే ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు .మరిచిపోయారా.పెద్దకోడూర్ గ్రామ ప్రజలు 780 ఎకరాల భూమిని రంగనాయక సాగర్ కి ఇచ్చారు. ఎంతమందికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.ఇవ్వాల 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామని పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే చదివిస్తానని చెప్పారు.ఆ 100 కోట్ల పైసలు ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వ లేరా.ఆ లక్ష రూపాయలు ఇచ్చి ఉంటే మిమ్మల్ని ప్రజలుఎప్పు డుమర్చి పోరు.రంగనాయక సాగర్ లో ఒక్క గుంట భూమి పోని వ్యక్తి కూడా ఇవ్వాలా పెద్దకోడూర్ గ్రామంలో బిల్డింగు కట్టుకున్నారు. ఇంకా కొంతమంది రైతులకు సరియైన స్ట్రక్చర్స్ రాలేదని మీ దగ్గరకు వస్తే కూడా కనీసం రైతుల ముఖమైన చూడలేదు. రెండు రోజుల క్రితం ఫంక్షన్ హాల్ లో అన్నం తినుకుంటూ నన్ను గుర్తుపట్టారా అని అడిగారు .పెద్దకోడూర్ ప్రజల గుండెల్లోఎప్పటిక ఉండిపోతారు. మిమ్మల్నిఎప్పుడు మర్చిపోరు .రంగనాయక సాగర్ లో భూములు కోల్పోయిన రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిద్దాం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరి కృష్ణ

సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :



వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు ను గెలిపిద్దామని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరి కృష్ణ సూచించారు. సిద్దిపేట పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థి నీలం మధును గెలిపించాలంటూ సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ 8 ప్రచార వాహ నాలను కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజక వర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరు ప్రకటించడంతో బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థు లు వణుకు పుట్టిందని అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం మంత్రులు కొండా సురే ఖ పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ మైనంపల్లి హనుమంత ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలు సంకకా ర్యక్రమాలను గడపగడపకు ప్రచా రం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు సూచించారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షు లు ఆత్తు ఇమామ్. గూడూరి శ్రీని వాస్.ముద్దం లక్ష్మి సాకి ఆనంద్. రియా జ్.బుచ్చిరెడ్డి. మర్క సతీశ్. నాయని నరసిం హారెడ్డి. మీసం నాగరాజ్. రేణుక.రజనీ. కనకయ్య.వహబ్ అజ్మాత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైభవంగా వైభవంగా వీరభద్ర స్వామి రథోత్సవం

## అగ్నిగుండం తొక్కిన భక్తులు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):



మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక యాదవ్ నగర్ కాలనీ లో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మో త్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున శ్రీ వీరభద్ర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులుఅగ్నిగుండం తొక్కారు. ఆలయం ఆవరణలో పలురు భక్తులు భగ మండు తున్న ఎర్రటి నిప్పుల కనికలపై శివ నామాలు స్మరిస్తూ నడుచు కుంటూ తమ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. ఉదయం నుండి వందలాదిమంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేయించి నైవేద్యాలు సమర్పిం చారు. సాయంత్రం వీరభద్ర స్వామివారి రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శివయ్య,సంతోష్ ల ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి వారి విశేష పూజలు నిర్వహిం చారు. భక్తులు రథోత్సవాన్ని బంతిపూలతో అందంగా అలం కరించి శ్రీ వీరభద్రస్వామి వారి ఉత్సవ మూర్తిని పల్లకిలో భక్తుల భజన కీర్తనల మధ్య కురువ డోలు చప్పుడులతో మహి ళలు హారతులతో ఊరేగింపు నిర్వహించి తేరుపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. హరహర శంకర శంభో శంకర వీరభద్ర నమో నమో అంటూ నినాదాలు చేస్తూ రథోత్స వాన్ని లాగారు. ఈ రథోత్సవ వేడుకల్లో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు గుంతల శివకుమార్, కల్లూరి నాగప్ప, ఈసారి నాగప్ప, శివ, రాము,కుమార్, భజన భక్తులు, మక్తల్ పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులు



ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు



కల్వకుర్తి ,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బి ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రైస్ మిల్ సంఘం నాయకులు ఆనంద్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మచర్ల రమేష్ నాగర్కర్నూల్ జిల్లా సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రాజకీయ కమిటీ చైర్మన్ వాస శేఖర్ జిల్లా సమన్వయకర్త కంది ప్రవీణ్ కొండూరు కృష్ణయ్య జూలూరు వీరేష్ ,అప్పాయిపల్లిశ్రినివాస్ తదితరులు ఉన్నారు.

# పోషణ అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

తొగుట ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి)



ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి పోషణ అభియాన్ సిబ్బంది కీలకంనవ సమాజ అభివృద్ధికి పోషణ అభియాన్ సిబ్బంది అహర్నిశలు కష్టపడు తుంది అహర్నిశలు కష్టపడుతున్న పోషణ అభియాన్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలి జాతీయస్థాయిలో పోషణ అభియాన్ పథకాన్ని పటిష్టంగా అమలు పరుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మారిన కాలాను గుణంగా సాంకేతికతను జోడించి విశిష్టమైన సేవలు అందిస్తున్న పోషణ అభియాన్ సిబ్బంది. మహిళా శిశు సంక్షేమ శాఖలో పోషణ అభియాన్ సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తించాలి అన్ని శాఖలలో రెగ్యులర్ చేస్తున్న ట్లుగా మమ్మల్ని కూడా గుర్తించాలంటూ వేడుకున్న పోషణ అభియాన్ ఎంప్లాయిస్ అసోసియేషన్

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ లీకు లతో నడుస్తుంది

## 10 ఏళ్ల అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

దౌల్తాబాద్/ రాయపోల్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):



ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి లతో కలిసి మాట్లాడారు.10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమీ లేదని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు..నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారన్నారు.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు..మాయ మాటల రఘునందన్ రావు గురించి దుబ్బాక ప్రజలకు తెలుసన్నారు. 6 గ్యారంటీల పేరు న అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందన్నారు మిరుదొడ్డి లో మహిళా రైతులతో మాట్లాడానని, వొడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయిందన్నారు.మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారు..జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన పి వెంకట్రామరెడ్డి మీకు సుపరిచితుడే నని, ఇక్కడి అభివృద్ధి లో.కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు.గతంలో దుబ్బాకలో అనాథలు రాధా రాధికలకు అండగా ఉండి, విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు.. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వొచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు.ఉద్యమాల గడ్డ దుబ్బాకపార్లమెంటు ఎన్నికల్లో దుబ్బాక సత్తా చాటాలిమాయ మాటల రఘునందన్ కు బుద్ధి చెప్పాలి100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలందుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిఉద్యమాల గడ్డ దుబ్బాకలో మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి కి ఘన విజయం అందిద్దామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.. దుబ్బాక అంటే మొదటి నుండి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్ రావు ల అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు..సిద్దిపేట జిల్లాలోనే కేసీఆర్, హరీశ్ రావు లు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మెదక్ ఉప ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకమన్నారు..ఇప్పటికే. కాంగ్రెస్ అభ్యర్థి కి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థి కి ఆపార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు..మాయ మాటలు చెప్పే రఘునందన్ ను రెండు సార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు..బూటకపు హామీలు చెప్పి అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. .యువత కు అండగా ఉంటామన్నారు..ఎడ్లు, నాగలి ఇస్తామని మోసం చెయ్యలేమాట తప్పెటోన్ని కాదు...ప్రభాకరన్నతో కలిసి జోడెడ్లలా పనిచేస్తాంమెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డిఎడ్లు బండి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని డోఖా చెయ్యలేదని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేసి అండగా ఉంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి హామీ ఇచ్చారు. దుబ్బాక గడ్డ అంటే ఉద్యమాల గడ్డ అని, ఇక్కడ నరనరాన తెలంగాణ రక్తం ఉరుకలెత్తుతుందన్నారు .. ఆశీర్వదిస్తే దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తో కలిసి దుబ్బాక అభివృద్ధి కి జోడెడ్లలా పనిచేస్తానన్నారు.సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాకను అభివృద్ధి లో ధీటుగా మలుస్తామన్నారు. రెండు మార్లు ఎంపీ గా, ఒక సారి ఎమ్మెల్యే గా ప్రభాకర్ రెడ్డి కి ఘన విజయం అందించిన దుబ్బాక ఓటర్లు తనకు సైతం ఆశీస్సులు అందించాలన్నారు..ఏడున్నర ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా మీలో ఒకడిగా పనిచేశానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, నాటి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల సహకారం తో దేశం లోనే సిద్దిపేట జిల్లాను టాప్ 10 లో నిలపడం జరిగిందన్నారు..ట్రస్టు ద్వారా దుబ్బాక యువతకు కోచింగ్, వృత్తి నైపుణ్య శిక్షణ అందించి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిలువ నీడనవుతానన్నారు..ఒక ఉద్యోగిగా కుటుంబానికి ఉద్యోగ అవసరం ఎలా ఉంటుందో తెలుసన్నారు..నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులకు, నిరుపేదలకు కేవలం ఒక్క రూపాయితో సేవలు అందిస్తామన్నారు....ఇంటింటికి ఒక కేసీఆర్ లా పనిచేసి ఘన విజయం అందించాలని కోరారు..కార్యక్రమంలో టీ ఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి సీనియర్ నాయకులు మనోహర రావు, రొట్టె రాజమౌళి పంతులు, నమిలే భాస్కరా చారి, కత్తి కార్తీక, యూత్ నాయకులు సురేష్ గౌడ్, శేఖర్ గౌడ్, మహేష్ రెడ్డి, ఖలీల్, రాజేందర్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థి,విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగించడంతో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం సందర్భంగా ఆయా తరగతుల విద్యార్థులకు తల్లిదండ్రుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను అందజేసే కార్యక్రమాన్ని కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ గౌడ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చక్కటి చదువుతోపాటు క్రమశిక్షణతో ఉండి భవిష్యత్తులో వారు గొప్ప స్థానంలో ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్ గౌడ్, మరియు ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వయంభూ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 13 :



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం లో వెలసిన ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శని వారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం వాల్మీకి పూజారులు అర్చకులు స్వామివారికి అభిషేకాలు అర్చనలు మంగళహారతులు నిర్వహించారు.మల్దకల్ గ్రామా నికి చెందిన సుంకరి బసవరాజప్ప అనే భక్తుడు దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు కార్య నిర్వహణ అధి కారి సత్యచంద్రారెడ్డి అర్చకులు రవి మధుసూ దనాచారి పూజలు నిర్వ హించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రంగనాథ్,పెద్దోడ్డి వీరారెడ్డి, పూజారులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతమే దేశానికి దిశా నిర్దేశం

రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :

భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కుల మత జాతి వర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని జర్నలిస్ట్ పుట్ట రాజు అన్నారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుంది. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజ నులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజు పూలమాలలు వేసి చేతులు దులుపుకోవడం కాదని ఆయన ఆశయాలను, ఆలోచన విధా నాన్ని కొనసా



గించినప్పుడే అంబేద్కర్ వారసులు అవుతారు. రాబోయే రోజుల లో నూటికి 85 శాతం ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలందరూ ఒక తాటిపైకి వచ్చి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి.

## పోరాడితేనే హక్కులను సాధించుకోగలం

సంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధించుకోవాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే త్యాగాలతో కూడుకున్నదని, ఆయన జీవితమే ఒక పోరాటం. చదువు, సాంస్కృతిక విధానాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయి.పరి పాలన నడపాలన్న, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను రూపొందించడం గొప్పవిషయం. మహిళల హక్కులను సాధించడం కోసం అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. పోరాడితేనే దళిత బహుజనుల హక్కులను సాధించుకోగలరు.



బానిసలుగ బతకడం కంటే తిరుగుబాటు చేసి హక్కులు సాధించుకోవాలని అంబేద్కర్ సూచించారు.అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి తప్ప అమ్ముకోరాదు, గుంజుకుంటున్నారని ఆరోపించారు. మనుధర్మ శాస్త్రాన్ని మంటగలిపి భారత రాజ్యాంగాన్ని ఆచరిస్తూ ముందుకు సాగితేనే హక్కులు సాధించుకోగలరు.భారతదేశంలో ఉన్న ప్రతి కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని దానికి అర్హుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సగటు మనిషి వ్యక్తి కోణంలో నుండి ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం మరియు భారత బ్యాంకింగ్ చరిత్ర పుస్తకం రాసి హిల్టన్ యంగ్ కమిషన్ రాయల్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1935 న ఆర్బిఐ ఏర్పడింది. అప్పుడు అంబేద్కర్ లేకుంటే ఆర్బిఐ లేదు.అందుకే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించి ఆయన ఈ దేశానికి చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు తెలియజేయాలి.సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, హేతుబద్ధమైన సత్యాన్ని ప్రబోధించే విలువలు గల సమసమాజం ఏర్పడాలంటే గౌతమ బుద్ధుడు సూచించిన బౌద్ధం ద్వారానే సాధ్యమవుతుందని నమ్మి అంబేద్కర్ బౌద్ధాన్ని ఆచరించాడు. గౌతమ బుద్ధుడు మతం అనేది శాస్త్రానికి మార్పుకు అనుగు ణంగా ఉండాలి. నీతిని ప్రభోదించేదిగా ఉండాలి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రా తృత్వం అనే మానవీయ విలువలు కలిగినదిగా ఉండాల న్నారు.హేతువుకు బద్ధమై ఉండాలి.సమత,కరుణ, ప్రజ్ఞను ప్రబోధించేది బౌద్ధమే. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధం స్వీకరించాడు.ప్రపంచాన్ని ప్రభావితం చేసే మతాలు క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం. మిగతా మతాలు మోక్షదాతలు ఉన్నారని ప్రబోధించాయి. బుద్ధుడు స్థాపించిన బౌద్ధమతం మాత్రం మార్గదాతనే కానీ మోక్షదాతను కాదని ప్రబోధించింది.తాను ప్రబోధించింది గుడ్డిగా నమ్మకుండా పరీక్షించుకొని ఆచరించాలని ప్రబోధించారు. సత్యాన్ని సత్యంగాను, అసత్యాన్ని అసత్యంగా తెలుసుకోమన్నారు.సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒక నైతిక భావనగా మతం ఎంతో అవసరం అని బౌద్ధం భావించింది. అందుకే దానికి దోహదం చేసే బౌద్ధాన్ని స్వీకరించారు అంబేద్కర్. గౌతమ బుద్ధుని మార్గంలో నేటి సమాజం నడవాలని అంబేద్కర్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు విగ్రహాలకు ఫోటోలకు దండలు వేయడం కాదు ఆయన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడు ఆయ నకు మనమిచ్చే ఘన నివాళి అని పుట్ట రాజు సూచించారు.

# ఘనంగా పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**తొర్రూరు, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** అత్యంత ప్రాశస్త్యమైన అతి ప్రాచీనమైన 11వ శతాబ్ది కాకతీయుల కట్టడాలు మాటేడు గ్రామ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి, శ్రీ రాధా వేణుగోపాలస్వామి వారి ఆలయాల్లో ప్రతి సంవత్సరం ఉగాది మొదలుకొని శ్రీరామ నవమి వరకు ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి 10.30 గంటలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి యొక్క కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేకంగా సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు నూతన పంచలోహ శివపార్వతుల విగ్రహాలను సంప్రోక్షణ, అభిషేకాలు చేపించి, గ్రామంలో ఊరేగించి దేవతామూర్తులకు కళ్యాణం జరిపించి దేవాలయానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమం కన్యాదాతలు సుంకరనేని సునీత పినాకపాణి దంపతులు, కలువకొలను ఝాన్సీ నరేన్ రాజు దంపతులు, దుర్గరాజు లక్ష్మి బాపేశ్వరి రజనీకాంత్ దంపతులు వ్యవహరించారు. కళ్యాణ తంతును వేద బ్రాహ్మణులు రమేష్ శర్మ ,శివశర్మ ,శ్రీనివాస్ శర్మ, శ్యామ్, క్రాంతి నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు.ఉగాది నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో చండీ గణపతి మరియు నవగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఏప్రిల్ 10,11,12 తేదీలలో మూడు రోజులపాటు అద్భుతంగా వేద బ్రాహ్మణులచే, యజ్ఞయాగాదులచే నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని దాతలుగా కలువకొలను కళావతి స్వరాజ్యం రాజు, ఇందిరా దేవి జనార్దన్ రాజు, అరుణాదేవి సురేందర్ రాజు, దుర్గరాజు సరోజినీ దేవి నరసింహారావు, ముత్యం గౌరీ రాములు, బోల్లం సుగుణ వెంకన్న గ్రామంలోని భక్తులు తండోపతండాలుగా వచ్చి నూతనంగా ప్రతిష్ట చేసిన విగ్రహాలకు జలాభిషేక, ధాన్యాభిషేక , పూలాభిషేక కార్యక్రమాలు నిర్వహించి తరించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ ఎండోమెంట్ అధికారి కవిత, దేవాలయ ఈఓ వేణుగోపాలచారి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, లేగల వెంకట్ రెడ్డి, శాంతా, సీతారాములు, ప్రవీణ్ రెడ్డి, ప్రవీణ్ రాజు, నరసింహ రెడ్డి, మహంకాళి రమేష్, కొమరారెడ్డి, సముద్రాల శ్రీనివాస్, అమృతరెడ్డి ,తాళ్ళ బుచ్చయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

* జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి



**లింగాల గణపురం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ రైతులకు జాగ్రత్తలు చెప్పారు. జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చీటూరు వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్వింటాకు (2203) రూపాయలు నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం రైతులు దళారుల మాటలు నమ్మి తక్కువ రేటుకు వడ్ల విక్రయాలను చేయకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే రైతులు నిర్ణీత రేట్లో అమ్మకాలు జరపాలని మండలంలోని రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఈ ఓ అపూర్వ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తులో బయటపడ్డ విగ్రహాలు

* ఏడుగురుపై కేసు నమోదు



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 13,** మండలంలోని వరి కోల్ పల్లి గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి శ్రావణ్ కుమార్ దర్యాప్తు చేపట్టి అదే గ్రామానికి చెందిన నిందితులు 1) వంగల రమేష్ ,2)గోవిందుల రాజయ్య ,3)వల్లపు జనార్దన్ ప్రకాశం జిల్లా,4) గోవిందుల సదయ్య వ,5) చెక్క రమేష్ 6)గుండెబోయిన సదయ్య,7) దామరశెట్టి వీరయ్య అందుకు తండ,అనువారు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపగా వారిపై కేసులు నమోదు చేసి వెంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి విగ్రహాలను స్వాధీన పరుచుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలుసా

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో నూతన కళ్యాణ మండపం ప్రారంభం



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండలంలోని ఏడునూతల గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నూతన కళ్యాణ మండపం ప్రారంభ కార్యక్రమం, కళ్యాణం శనివారం అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఉదయం నిత్యరాధన బాలబోగం, విష్వక్సేనపూజ, పున్యవాహచం, నవకలష స్థాపణ, తిరుమంజనం, అలంకరణ, సుదర్శన హోమం, నూతన కళ్యాణ మండపం సంప్రోక్షణ, రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాభై జంటలు కళ్యాణంలో పాల్గొన్నారు, అనంతరం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకుడు పాము లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 60 సంవత్సరాల క్రితం ఇబ్బందుల వలన గ్రామం వదిలి వెల్లిన నెల్లుట్ల సుధాకర్ రావుకు వేణుగోపాలస్వామి కలలో కనిపించి నాకు ఏడునూతులలో కళ్యాణ మండపం నిర్మాణం చేయాలని చెప్పడం వలన వారు వెంటనే మండప నిర్మాణం చేసి నేడు స్వామి వారికి అందచేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ముంజల శ్రీనివాస్ గౌడ్



**కొడకండ్ల / జనగామ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** బిజెపి ఓబీసీ మో ర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ముంజల శ్రీనివాస్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా శనివారం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తెలియజేయడంతో పాటు, ఈ పార్ల మెంటు ఎన్నికలలో బీసీల అందరిని ఏకం చేసి బిజెపి పార్టీ బలో పేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి, ఓబీసీ పూర్వ జిల్లా అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర నాయకులు గుజ్జుల నారాయణ, బిజెపి సీనియర్ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**టేకుమట్ల ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి న్యూస్ :** భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఐపీఎస్ టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు.స్టేషన్ లో రికార్డ్స్ ,కేసుల పురోగతి పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని,సంఘ విద్రోహ శక్తుల పైన నిఘా ఉంచాలని,తరుచుగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు తదుపరి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మరియు అక్రమ ఇసుక రవాణా మీద కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా పోలీస్ వారి ఆదేశాలు ధిక్కరిస్తే కేసులు నమోదు చేసి జైల్ కి పంపిస్తామని,తీరు మార్చుకోకుంటే పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# రాజీలేని పోరాటాల సారధి టీఎస్ యూటీఎఫ్



రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్

**తొర్రూరు, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటీఎఫ్ ) రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ అన్నారు. శనివారం టిఎస్ యుటీఎఫ్ 11 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం తొర్రూరు మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి కె భిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహస్వామి ఉద్యమ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంగం రాష్ట్ర కార్యదర్శి కె సోమశేఖర్ హాజరై మాట్లాడుతూ, ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, కులాలు, మతాల అంతరాలను అధిగమించి రాష్ట్రం లోని ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో చారిత్రక అవసరంగా ఏర్పడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యుటీఎఫ్ ) లక్ష్యాలు, ఆశయాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యుటీఎఫ్ ) పురోగమిస్తున్నదని అన్నారు. హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో దశాబ్ద కాలంగా సేవలందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సంఘం టిఎస్ యుటీఎఫ్ అని వారు అన్నారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే రాష్ట్ర కేంద్రంలోనీ రవీంద్రభారతి లో వేలాది మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించి కొత్త రాష్ట్రం లో ప్రభుత్వ విద్యారంగం ఎలా బలోపేతం చేయాలి, ప్రజలు కోరుకుంటున్న విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలనీ ఆనాటి విద్యా శాఖ మంత్రికి, విద్యా వేత్తల సమక్షంలో తెలంగాణ విద్యా రంగం పై డాక్యుమెంట్ ను విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, పొందే హక్కు ప్రజలదనీ ఊరి బడి బాగుకై కదలండి అంటూ 2015 లో రాష్ట్రవ్యాప్తంగా విద్యాయాత్ర చేసి ఐదు వేలకు పైగా గ్రామాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించుకునేలా ప్రజా చైతన్యం గావించామన్నారు. ఆనాటి ప్రభుత్వం సహకరించకుండా ఉపాధ్యాయుల ఉత్సాహాన్ని నీరుగార్చింది. నూతన రాష్ట్రం ఆవిర్భవించినప్పటికీ ఎటువంటి మార్పు రాకపోవడంతో ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి గురి చేసిన సందర్భంలో పోరాటమే శరణ్యమని ఒంటరిగా మరియు ఐక్య ఉద్యమాలను నడిపిస్తూ 2020 మార్చ్ 13న అసెంబ్లీ ముట్టడి చారిత్రాత్మకంగా నిర్వహించడంలోనూ, పిఆర్సి సాధన కోసం 20 20 డిసెంబర్ 29న మహా ధర్నా నిర్వహించడంలో చురుకైన పాత్ర టీఎస్ యుటిఎఫ్ పోషించిందన్నారు. పిఆర్సి నివేదికలోని అసంబద్ధాలను కూలంకషంగా వివరించి 30 శాతం ఫిట్మెంట్ ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి కల్పించడంలో, జీవో నెంబర్ 317 విడుదల చేసినప్పుడు స్థానికత పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగుల విభజనలో స్థానికతకు చోటు లేకపోవటాన్ని ముందుగా ప్రశ్నించింది,, పెద్ద ఎత్తున పోరాటాలు చేసింది టీఎస్ యుటిఎఫ్ అన్నారు. టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న రాజులేని పోరాటాలు పాలకుల ఆగ్రహానికి గురై 2019 నుండి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఆన్ డ్యూటీ సౌకర్యం నిలిపివేసిన, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పత్రికల్లో వార్తలు రాసి బెదిరించిన భయపడకుండా, పాలకులకు సరెండర్ కాకుండా నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన నికరంగా నిలబడి పోరాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్న సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనీ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయని, ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ మురళీ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, జిల్లా కోశాధికారి కె నాగమల్లయ్య, వివిధ మండలాల బాధ్యులు యు. వెంకటేశ్వర్లు, గుర్రం శేఖర్, కె .యాకయ్య, కె. వంశీ కృష్ణ, ఓ. చైతన్య , జంపన్న, ఎం. శ్రీనివాస్ రెడ్డి, పిఎన్ స్వామి, కె. లింగరాజు, ఆర్ విజయ్ కుమార్, చిరంజీవి, ఎండి నాగుల్ మీరా, జి వనజ, ఎ అజయ్, జనార్దన్, రవి, వెంకన్న , రాజన్న, ఇ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించిన సి ఐ మహేందర్ రెడ్డి



**పాలకుర్తి,ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )** మండలంలోని వివిధ గ్రామాలలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సి ఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడూరు గ్రామంలోని చింతల్ ఏరియా, చౌరస్తాలో మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు వాహనాల తనిఖీ చేసారు. తనిఖీలలో వాహన పత్రాలు లేని, నంబర్ ప్లేట్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహన యజమానులకు, డ్రైవర్లకు వాహన పత్రాల యొక్క ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాలపై తగు జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్, ఎస్సై-2 లింగారెడ్డి, సీఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది కుమారస్వామి, శ్రీనివాస్, సంపత్, మారయ్య పాల్గొన్నారు.

## విద్యారంగ మార్పుకై పోరాడిన జార్జిరెడ్డి




**తొర్రూరు , ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )** భారతదేశంలో అమలవుతున్న బ్రిటిష్ వలస కాలం నాటి విద్యా విధానాన్ని సమూలంగా మార్చి శాస్త్రీయ విద్యాసాధనకై పోరాడి ప్రాణాలర్పించిన జార్జిరెడ్డి ఆశయ సాధనకై పాటుపడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ పిలుపునిచ్చారు. జార్జి రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా శనివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.నాడు వలసవాద విద్యా విధానానికి వ్యతిరేకంగా సాగిన విద్యార్థి విప్లవోద్యమంబాటలో నడిచిన ఉస్మానియా అరుణతార న్యూక్లియర్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన జార్జిరెడ్డి 1972 ఏప్రిల్ 14న హిందూ మతోన్మాదులైన ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ చేతిలో మరణించారని అన్నారు. జార్జిని భౌతికంగా నిర్మూలిస్తే ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ఆదిలోనే తుంచి వేయచ్చని కలలుగన్న మతోన్మాద శక్తులకు దీటుగా తెలుగు రాష్ట్రాలలో పేద బడుగు బలహీన దళిత గిరిజన విద్యార్థుల హక్కుల కోసం మహోన్నతమైన పోరాటాన్ని నిర్మించారని అందుకు జార్జి త్యాగం ఒక స్ఫూర్తిగా నడిపించిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మధ్యయుగాల కాలం నాటి మూఢ అందవిశ్వాసాలను పునరుద్ధరిస్తూ శాస్త్రీయ భావాలను సైన్స్ ఆవిష్కరణలను గుర్తించటానికి నిరాకరించే విద్యను తీసుకొస్తున్నారని విమర్శించారు. దేశం కోసం పోరాడిన భగత్ సింగ్,చంద్రశేఖర్ లాంటి వీరులను న్యూటన్, ఐన్స్టీన్, జగదీష్ చంద్రబోస్ లాంటి సైంటిస్టులను ఆర్యభట్ట , బ్రునో,గెలీలియో లాంటి ఖగోళ శాస్త్రవేత్తల ఆవిష్కరణలను కొట్టి పారేసే విధంగా ఆర్ ఎస్ ఎస్ విద్యా విధానంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి సంబంధించిన మౌలిక వసతులను కల్పించడంపై దృష్టి పెట్టకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు లక్ష్మణ్, రాము ,కుమార్ ,దేవేందర్ , శేఖర్ ,లక్ష్మణ్ ,మహేందర్ , సిద్దు, బాలు , భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బహుజనుల చైతన్యం కోసమే మహనీయుల స్ఫూర్తి దీక్ష

* బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యులు పుట్ట మధుకర్



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలో మహనీయుల పవిత్ర మాసం సందర్భంగా మహనీయుల స్ఫూర్తి దీక్ష లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ బాధ్యులు పుట్ట మధూకర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో బహుజనులకు రాజ్యాధికారం అంతిమ ఆలోచనగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి రోజైన ఏప్రిల్ 11న 16 మంది నాయకులతో మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించడం జరిగిందని,అంబేద్కర్ జయంతి వరకు ఈ దీక్ష కొనసాగుతుందని అన్నారు.మహనీయుల ఆశయాలు,ఆకాంక్షలు ఈ నియోజకవర్గంలోని అట్టడుగువర్గాలైన ఎస్టీ, ఎస్సీ,బిసీ,మైనార్టీ వర్గాల వారికి అర్థం చేయించడానికి గత ఎనిమిది ఏండ్లు గా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాలు బాగుపడాలని ఆకాంక్షించిన పూలే అంబేడ్కర్ ను బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకులు అవమానపరచారని,అదే ఆనవాయితీ ఈ నియోజకవర్గంలో కొనసాగుతుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు,తగరం శంకర్ లాల్,సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, లింగాల రామయ్య, అలీం ఖాన్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## ఎంఈఓ.ఎస్ రమాదేవి



**శాయంపేట ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** ప్రతి ఉద్యోగికి, పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని ఇన్చార్జి ఎంఈఓ ఎస్. రమాదేవి అన్నారు. శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం చిదురాల శశికళ దేవి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం శనివారం జరగగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని శశికళ దేవి 20 ఏళ్ల వయసులోనే ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించి శాయంపేట గ్రామంలో ఉపాధ్యాయురాలుగా జీవితం ప్రారంభించి నాలుగేళ్లు నర్సంపేటలో చేసి మిగిలిన 36 ఏళ్ళు ఇదే మండలంలో పనిచేసే ఇక్కడే ప్రధానోపాధ్యాయురాలుగా పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ జిల్లాలో 2500 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తుండగా అందులో 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు పనిచేస్తున్నారని, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. సమాజాన్ని తయారు చేసే దిశలో శశికళ దేవి పని చేస్తుండగా, ఆమె భర్త పురుషోత్తం సమాజాన్ని కాపాడే పోలీస్ శాఖలో కొనసాగుతున్నారని కొనియాడారు. అనంతరం శశికళ దేవి దంపతులను మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పూలమాలలు, శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఎన్ ఓ వెంకటేశ్వరరావు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, చంద్రమౌళి, శ్రీలత, పిఆర్టియు మండల అధ్యక్షులు రాజా యుగంధర్, ప్రధాన కార్యదర్శి బానోతు సుధాకర్ రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి



**శాయంపేట ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో రైతులు పండించే పంటకు నీరు అందించకపోవడంలో విఫలం అయ్యారని ఎండిపోయాయని పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని స్థానిక ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకుంటే చేతికి అందే సమయంలో పంటపొలాలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని వాపోయారు. వరి, మొక్కజొన్న పంటలకు ఇంకా రెండు, మూడుసార్లు నీళ్లు అందిస్తే పంటలు చేతికి వస్తాయని అన్నారు. కాబట్టి ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరి, మొక్కజొన్న పంటలు నీళ్లు అందక ఎండిపోయాయని, వెంటనే ఎండిపోయిన పంటలను సందర్శించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు ,స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ తీసుకొని ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని అన్నారు.ఎండిపోయిన పంటలపై సమగ్ర విచారణ జరిపి రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు.

## ఘనంగా శ్రీ అనఘాదేవి సమేత శ్రీ అనఘస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**రేగొండ ( కొత్తపల్లి గోరి): ఏప్రిల్ 13:** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక(దత్తపల్లె) గ్రామంలో ఈరోజు(శనివారం) ఘనంగా శ్రీ అనఘాదేవి సమేత శ్రీ అనఘస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారి చేతుల మీదుగా జరిగింది. ఈ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు గారు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారిని స్వామి వారు ఆశీర్వదించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే గారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# గాంధీజీ హై స్కూల్ కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు

నాంపల్లి, ఏప్రిల్,13(ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా నాంపల్లిలోని స్థానిక గాంధీజీ హై స్కూల్ జలమండలి సూచనల మేరకు జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు పిలుపుమేరకు గాంధీజీ హై స్కూల్ అపూర్వ స్పందనతో స్పందించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జల సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన చిత్రలేఖన పోటీలో నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అందుకుగాను జలమండలి మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞానం ప్రతిష్ట సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. అందులో పాల్గొన్నందుకు మార్గదర్శకంగా జల సంరక్షణ కోసం వివిధ కార్యక్రమాలలో భాగస్వాములైన శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ వాటర్ కన్జర్వేషన్ 2024 అవార్డును గాంధీ సంస్థల వైస్ చైర్మన్ నాంపల్లి గాంధీజీ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ వందనాథం సురేష్ లకు అవార్డు ను అందజేయడం




మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి సురేందర్ లు, జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య అతిథులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సహకారంతో జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో కనీసం మూడు మొక్కలు ఒక ఇంకుడు గుంతను తప్పక నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలి అన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేస్తేనే భవిష్యత్ తరాలకు నీటిని అందివ్వటం సాధ్యపడుతుందన్నారు. నేటికీ కొరత ఏర్పడకుండా ఉండాలంటే నీటి వృధా అని ప్రతి ఒక్కరూ అరికట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కోసం సాంకేతిక సలహాలు సూచనల కోసం జలమండలి భూగర్భజల విభాగం సహాయ సంచాలకులు జాల సత్యనారాయణ ను 998 998 5102 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చు. లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక సేవ్, ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్య రెడ్డి పి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

నాంపల్లి,ఏప్రిల్,13(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని 303 బూత్ అధ్యక్షులు కర్నాటి సాంబశివ,304 బూత్ అధ్యక్షులు కామిశెట్టి వెంకటేష్,305 బూత్ అధ్యక్షులు నాంపల్లి శివ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్, తిప్పని శ్రీధర్, నాంపల్లి భరత్, నేర్లకంటి వెంకటేష్, భాస్కర్ మోడల్, గాదెపాక శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా పూర్వపు అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావులు అన్నారు. శనివారం కోదాడ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం లో యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. అధ్యయనం,



అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలి అన్నారు. ఏప్రిల్ చివరి వారంలో గ్రామాల్లో గడపగడపకు తిరిగి విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పిల్లలకు విద్యనందిస్తూ బడులను బలోపేతం చేసుకోవాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించాలన్నారు అనంతరం పతాక ఆవిష్కరణ చేసి యుటిఎఫ్ పథకానికి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, డివిజన్లోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు మాతంగి శ్రీనివాస్ ,పిచ్చయ్య, మండవ ఉపేందర్, ఆంజనేయులు బచ్చయ్య నక్క శ్రీను మోతిలాల్ బాబు దస్తగిరి సీనియర్ నాయకులు కిషోర్ పాండురంగ చారి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాస్, డోర్నీస్ ,అక్షపతి,శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు

కోదాడ టౌన్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా కోదాడ ట్రాఫిక్ పోలీస్ చర్యలు చేపట్టినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. శనివారం పట్టణంలోని కట్టకొమ్ము గూడెం బైపాస్




రోడ్ లో ప్రమాదాలు నివారణ కోసం ప్రధాన కూడళ్ళ వద్ద బారికేడ్ల ను ఏర్పాటు చేసామన్నారు. పట్టణంలోని సర్వీస్ రోడ్ల నుండి హైవే రోడ్డు దాటే క్రమంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో , ప్రమాదాలను అరికట్టేందుకు కూడళ్ల వద్ద వాహనాల వేగాన్ని క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అతి వేగంగా వెళ్లే వాహనాల డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డులు నరసింహారావు, గాంధీ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా లో అంతరాయంకు సహకరించగలరు...

నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి: నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో ఏర్పడు అంతరాయంకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ ఏఈ ఎస్ కే సైదా కోరారు. శనివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మండలంలోనిబృందావనపురం ,వేణుగోపాలపురం, కాగిత రామచంద్రాపురం, వల్లాపురం గ్రామాలలో విద్యుత్తు లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు తేదీ 14-04-2024 న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయము ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## దళితులకు న్యాయం చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.




**సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా దళిత కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి.**

ఆలేరు, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) బీ అన్ని రంగాలలో వెనుకబడిన దళితులను ఓటర్లుగా చూస్తున్నారే తప్ప వాళ్ల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి చేయడం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా దళిత కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లింగస్వామి అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో దళిత కుల పోరాట సమితి, ఆలేరు మండల సమితి అధ్యక్షుడు బొడ్డు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర కేసులు పెట్టి దళితులను హింసకు గురి చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలనలో గత పదిహేళ్లుగా దళితులకు ఏమీ అభివృద్ధి జరిగిందో చెప్పాలని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో దళితులను కూలీలుగా వాడుకొని అధికారంలోకి వచ్చి దళితులను అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ కార్పొరేషన్ అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, రుణాలు, రేషన్ కార్డులు ఇవ్వలేదని, సాగు చేసుకోవడానికి భూములు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు న్యాయం చేయాలని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్థానంలో కొత్త రాజ్యాంగాన్ని ఏ విధంగా తెస్తారని, దళితులకు అన్యాయం జరిగితే దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు దళిత కుల పోరాట సమితి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా బొడ్డు ఆంజనేయులు, కో కన్వీనర్ గ్యాదపాక కిష్టయ్య, కమిటీ సభ్యులుగా లక్ష్మి, జంగా సరళ, చిత్ర నీలమ్మ, మల్లయ్య, శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మాటూరి జానమ్మ, పోతూ ప్రవీణ్, నాగమణి, పూలమ్మ, బాలమని, యాదమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఏ డి ఏ.

**వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏ డి ఏ, మండల వ్యవసాయ అధికారిని.**

ఆలేరు, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యానికి రైతులు మద్దతు ధర పొందాలని వ్యవసాయ డివిజన్ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆలేరు వ్యాపన ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారిని దీప్తి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో కలిసి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులు పండించిన ధాన్యము నాణ్యతతో కూడి ఉంటే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2203 పొందాలని అన్నారు. ప్రస్తుతం ఆలేరు మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (7 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మూడు ఎఫ్ పి ఓ) ద్వారా ధాన్యం కనుగోలు జరుగుతున్నాయని, రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు రైతులు



తీసుకువచ్చిన ధాన్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, కొనుగోలు సందర్భంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగే విధంగా చూడాలని, హమాలీలు వారికి ఎటువంటి ఇబ్బందులు కలిగించిన సహించబోమని అన్నారు. రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శివకుమార్, నాగార్జున ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మధు, స్వామి, శ్రీనివాస్, సంజయ్, సుదీర్, సాయి, నందన్ మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,13(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ కలిగి,హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందున్న సంఘం



టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని , పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య ,కొండమీది కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు మరియు ఉపాధ్యాయులు కె.అరుణ, కే .శిరీష ,బి.రూప, హజ్ర, రజియుద్దిన్, సీతా వెంకటయ్య, కత్తి కృష్ణారెడ్డి, బి దామోదర చారి, కె. సతీష్, ఎన్. గిరి, ఎండి.సాదిక్, పి.విజయ భాస్కర్,బిక్షమయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ ని కలిసిన చింతబాబు మాదిగ

### 6 గ్యారంటీ పథకాలతో దళితుల జీవితాల్లో వెలుగులు

కోదాడ టౌన్ ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలోహౌతెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు. మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి వారికి దళితుల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయని దళితులు అందరికీ ఈ పథకాలతో లబ్ధి చేకూరుతుందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రిని కోరారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

తుంగతుర్తి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడి మొదటిసారి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన నగరి గారి ప్రీతంకు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ ఆధ్వర్యంలో యువజన నాయకులు,



సీనియర్ నాయకులు అభిమానులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీని నమ్ముకొని నిబద్ధతతో పనిచేసిన నాకు నా సేవలను గుర్తించి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ప్రత్యేక కార్యచరణ రూపొందించి దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పెండెం రామ్మూర్తి,పోలేపాక రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల మహిళా కమిటీ అధ్యక్షులు పులి సత్తమ్మ,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము జోహార్, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్, కలకొట్ల మల్లేష్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, గుండగాని సుధాకర్,కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ప్రగడ అనురాధను పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

తుంగతుర్తి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) పితృ వియోగంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆమె తండ్రిగారైన రాపోలు నరసయ్య చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి మరణంతో శోకతప్తులైన అనురాధ ను,



వారి కుటుంబ సభ్యులను శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఉన్న ఆమె వ్యవసాయ క్షేత్రానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నగరి గారి ప్రీతం అనురాధ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన రాపోలు నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పెండెం రామ్మూర్తి,పోలేపాక రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మహిళా కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ, గుండగాని సుధాకర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము జోహార్, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్, కలకోట్ల మల్లేష్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, ఆకారపు ముత్తి లింగం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్సీ కొత్త జిల్లా ఉపాధ్యక్షులుగా పస్తమ్ ఆంజనేయులు.

ఆలేరు, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆలేరు కు చెందిన పస్తమ్ ఆంజనేయులు నియమిస్తూ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు బుగ్గ దేవేందర్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆంజనేయులు ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ తన నియమకానికి జిల్లా అధ్యక్షులతో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ కు, అసెంబ్లీ ఇన్చార్జి పడాల శ్రీనివాస్ కు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ కు, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్ బిజెపి పార్టీ శ్రేణులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని కొమ్ము చేయక జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తానని తనకు అప్పగించిన విధులను 100% నెరవేరుస్తానని తెలిపారు.



### అగ్ని ప్రమాదాలు జరగకుండా

## ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం కామారెడ్డి విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గోదాములలో, షాపింగ్ మాల్ లో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి సయ్యద్ మహమ్మద్ అలీ, లీడింగ్ ఫైర్ మేన్లు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఆపరేటర్లు సాయిబాబా, నరేందర్ రావు, ఫైర్ మేన్లు డి. స్టాలిన్, వై. శ్రావణ్, బి. రమేష్, జలంధర్, వెంకటి, దేవరాజు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

– బీఆర్ఎస్ గెలిపి లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

– మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం





ఎల్లారెడ్డి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక మాజీ శాసనసభ్యులు జాజుల సురేందర్ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని వీకేవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. టిఆర్ఎస్ హయంలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సాముచిత న్యాయం జరిగిందని రైతం గానికి పెద్దపీట వేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కొమ్ములాటలతో ముందుకు సాగే పరిస్థితి లేదన్నారు ప్రజలు ఇప్పటికైనా గమనించి ప్రజా సమస్యలపై పరిష్కారం దిశగా పనిచేసే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో విద్యుత్తు సాగునీరు సంక్షేమ పథకాలు విషయంలో రాజులేకుండా నిరంతర ప్రయంగా అందించిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ప్రజలు పాలిచ్చే గేదెను వదిలేసి గుడ్డ గేదెకు మేత వేశారని అన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గత జహీరాబాద్ పాలించిన నాయకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో విఫలం చెందిందన్నారు. అమలు చేసిన హామీలలో అరకొక లబ్ధిదారులకు హామీలకు పూర్తి చేయకపోవడం దుర్మార్గమన్నారు తనను జైరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ మాట్లాడుతూ జయ రాబాద్ పార్లమెంట్లో కాంగ్రెస్ బిజెపి లను చిత్తుగా ఓడించాలని అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ను ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. భారత దేశాన్ని నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదని అన్ని నిత్యవసర సరుకులు పెట్రోల్ డీజిల్ ధరలను అమాంతంగా పెంచడం జరిగిందన్నారు. 100 రోజులు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీలను కూడా సక్కగా అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గండిపేట్ ప్రధాన రహదారి నిధులు మంజూరైనప్పటికీ కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జనార్దన్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్, వెలుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ నర్సింలు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఏస్ పార్టీకి భారీ షాక్

యంఎల్ఎ మదన్ మోహన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ సంజీవులుతో పాటు అరవై మంది చేరికలు



గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 13 మండలంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ మారడంలో నిమగ్నం అయ్యారు. మొన్నటి వరకు పార్టీకి కీలకంగా ఉన్న రాష్ట్ర నాయకుడు తానాజీ రావు ఇటీవలే బిజెపి పార్టీలో చేరడం గాంధారి అభివృద్ధికి కృషి చేసిన తాజా మాజీ సర్పంచ్ సంజీవులు మరియు సొసైటీ డైరెక్టర్ సాయి కుమార్( డిసిబి, డిసిఏం డైరెక్టర్), నాగ్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ సతీష్, గాంధారీ టౌన్ మాజీ ఎంపీటీసీ రామ కృష్ణ రావు, %భూాజు% డైరెక్టర్ గణపతి, పోచయ్య, మాజి సొసైటీ వైస్ చైర్మన్ రమేశ్ మరియు ఇతర నాయకులు (60 మంది) బిఆర్ఏస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారి నిర్ణయం స్వాగతిస్తూ వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజీవులు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యం ఎల్ ఏ మదన్ మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందనీ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ వచ్చేటట్టు కృషి చేస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్మేష్, సీతాయిపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




రుద్రూర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని ఆర్. ఎన్. సి కాలనీ లో బిఎస్పీ రుద్రూర్ గ్రామ ఇంచార్జ్ గుజుల సాయి కుమార్ తండ్రి గుజుల జలయ్య జ్ఞాపకార్థంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా ఎన్. ఈశ్వర్ న్యాయవాది బిఎస్పీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ గారు విచ్చేసారు. బిఎస్పీ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు



రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13 : అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని రెంజల్ మండల వ్యవసాయ అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం మండలంలోని దుపల్లి, దండిగుట్ట, కూనేపల్లి, కల్లాపూర్, వీరన్న గుట్ట, రెంజల్ సాతాపూర్, బొర్గం, తాడి బిలోలి చివర్లలో రోడ్లపై మరియు పంట పొలంలో రైతులు పోసినటువంటి వారి ధాన్యం అకాల వర్షంతో తడిసిపోవడంతో ధాన్యాన్ని ఏఈవోలు అజయ్, ప్రసాద్ ఆర్ఐ రవికుమార్లు పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునే విధంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు. వీరి వెంట రైతులు తదితరులు ఉన్నారు.

## బూర్గుల్ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జాజాల సురేందర్



గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 13 మండల కేంద్రంలోని బూర్గుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శివాజీ రావు భార్య లక్ష్మి బాయి గురువారం అకాలంగా మృతి చెందగా వారి నివాసంలో కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రాధాబలరాం నాయక్, జడ్పీటీసీ శంకర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శివాజీ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్డి రాజులు, గాంధారి మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల రమేష్, కరక్ వాడి తాజా మాజీ సర్పంచ్ చందర్ రావు, సోమ్లా నాయక్ తాండ తాజా మాజీ సర్పంచ్ జీవన్, మాజీ సర్పంచ్ కిషన్, బూర్గుల్ గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, జాదవ్ రవి, కృష్ణ, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు శనివారం బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్, సోహైల్, బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రైవేట్ వ్యక్తులతో రైతులు మోసపోవద్దు

– జిల్లా అధికార యంత్రాంగం రైతులతో మాట్లాడారు



కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 13 అడిషనల్ కలెక్టర్తో పాటు డిసిఎస్ఓ, డిటి. సిఎస్ బాన్సువాడ ,జుక్కల్, డివిజన్, క్లస్టర్ ,మానిటరింగ్ ఆఫీసర్, నస్రుల్లాబాద్ మండల్ అన్ని సీఈవో లు,రవాణా కాంట్రాక్టర్లు పిపిసి మిర్జాపూర్ సొసైటీని సందర్శించారు. మిర్జాపూర్, బీర్కూర్ మండలానికి చెందిన సీఈఓలు, అటువంటి మండలాల్లోని (3 నుండి 30) హెక్టార్ల కంటే ఎక్కువ జికె విత్తన పంటను సాగుచేస్తున్న కొద్ది మంది పెద్ద రైతులు తర్వాత వారు నిలబడిన పంటను నేరుగా బహిరంగ మార్కెట్లో ఎమ్ఎస్పి ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా, అదే పిపిసి సెంటర్లోని మరికొంత మంది రైతులతో మాట్లాడి, వారు (1/2 నుండి 3) హెక్టార్ల



భూమిలో పండించారని, పంట కోసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఎంఎస్పి కింద విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇంకా, బహిరంగ మార్కెట్లో వరి కొనుగోలు చేసే ప్రైవేట్ వ్యక్తుల నుండి రైతులు సురక్షితంగా ఉండాలని తెలియజేశారు.

## గంజాయి సేవింపు, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు

– డిఎస్పీ నాగేంద్ర చారి – ఐదుగురు యువకుల అరెస్ట్

– ఒక కేజీ 270 గ్రాముల గంజాయి స్వాధీనం

– పరారీలో మరికొంతమంది యువకులు




వేములవాడ, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): గంజాయి సేవింపు, విక్రయాలు, రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. గంజాయి విక్రయాలు, సేవింపుకు పాల్పడుతున్న ఐదుమంది యువకులను శనివారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందితులకు సంబంధించిన అరెస్ట్ వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా అల్లూరి సీతారాంనగర్కు చెందిన, ప్రస్తుతం వేములవాడ పట్టణం శాస్త్రీనగర్లో నివాసముంటున్న పరిగిపండ్ల అన్వేష్ అలియాస్ బన్నీ, వేములవాడ పట్టణం సుభాష్ నగర్కి చెందిన మద్రిపల్లి సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో రైతు వేదిక వెనుకాల ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తన సిబ్బందితో వెళ్లారన్నారు. అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయేందుకు ప్రయత్నంచగా వెంటేనే ఎస్ఐ తన సిబ్బందితో వారిని వెబడించి పట్టుకొని వారి వివరాలు సేకరించారన్నారు. అన్వేష్ చేతిలో ఉన్న బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ ఉందని, 1 కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి, వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే గతంలో గంజాయి వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భానుల వద్ద కొనుగోలు చేసి గంజాయి తాగడానికి అలవాటు- పడ్డారన్నారు. వారి దగ్గర గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో జల్సాగా జీవించవచ్చనే ఉద్దేశంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేములవాడలోని సుభాష్నగర్కి చెందిన భూమేష్, అంబేద్కర్ నగర్కి చెందిన సచిన్, అగ్రహారంకి చెందిన సాయిలకు అమ్మేవారన్నారు. వీరిలో శ్యామ్ దివాకర్ (యూపీ), మల్లికార్జున్ (వేములవాడ), కట్కూరి భాను (కామారెడ్డి)లను వేములవాడ పట్టణంలోని అయ్యప్ప గుడి సమీపంలో పట్టుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి 620 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. భూమేష్, సచిన్, సాయిలు పరారీలో ఉన్నారని, వారిని త్వరలో పట్టు-కుంటామని డీఎస్పీ తెలిపారు. వేములవాడ రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కలిపి సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్ 100కి అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ స్పష్టం చేశారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్లు రాజశేఖర్, తిరుపతి, శంకర్, గోపాల్, సతీష్లకు డీఎస్పీ రివార్డులు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో రూరల్, పట్టణ ఇన్చార్జి సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మారుతీ, టౌన్ ఎస్ఐ అంజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్నూరు కాపు ప్రతినిధులు



వేములవాడ, ఎప్రిల్ 14, (ప్రజాజ్యోతి): మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వివిధ జిల్లాలకు చెందిన మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వీహెచ్ హన్మంత్ రావు, దానం నాగేందర్ తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం

– కొప్పుల ఈశ్వర్ను భారీ మెజార్టీతో గెలిపించండి

– మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక టిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ జనగామ, 12వ డివిజన్ విఠల్ నగర్ లో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ ఐకేపీ సెంటర్ వద్ద రైతులను కలుసుకొని వారిని సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్వింటాల్ కు రూ.500లు ఇవ్వాలని, మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి వారి అకౌంట్ లో రూ.2500 లను జమ చేయాలని , లేనిపక్షంలో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేసే కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంతుందని భరోసా నిచ్చారు. కొప్పుల ఈశ్వర్ ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : అప్పుల బాధతో పురుగుల మం దు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుకునూరు పల్లి మం డల కేంద్రంలో జరిగింది. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం .. కుకునూరు పల్లి మండల కేంద్రానికి చెందిన పాల పరమేశ్వర్ గౌడ్ ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు లోన్ తో పాటు తెలిసి న వాళ్ల దగ్గర అప్పులు తీసుకున్నాడనీ, పంటలు పండకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో అని కొద్ది రోజుల నుంచీ బాధ పడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 7 న వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి సాయంత్రం ఇంటికి వచ్చి అస్వస్థకు గురై వాంతులు చేసుకోవడం తో కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. వైద్యులు పరీక్ష చేసి పరిస్థితి విషమంగా ఉందని తెలుపడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ములుగు మండలంలోని లక్ష్మక్క పల్లి లోని ఆర్ వి ఎం ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని, మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

* అతివేగా ప్రయాణం ప్రమాదాకరం నిధనమే ప్రధానము:ఎస్సై మహిపాల్ రెడ్డి



సిర్గాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి. ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గైరాన్ తండా కు చెందిన విస్లావత్ సురేష్ 28 తన ద్విచక్ర వాహనం టిఎస్15ఈట్టి9034 పై కూరగాయల కొరకు సిర్గాపూర్ వచ్చి తిరిగి 7:30 నిం కు ప్రయాణామవ్వాగా సిర్గాపూర్ గ్రామ సమీపంలో చెరువు వద్ద సీసీ రోడ్డు పక్కన ఎవరో మట్టి కుప్ప వేయడంతో గమనించని సురేష్ వేగంగా వచ్చి మట్టి కుప్ప పై ఎక్కించిగా వాహనం అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందడు. అక్కడి నుండి ప్రయాణమైన వ్యక్తి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలుపగల వెళ్లి చూసే సరికి మృత్యువాత పడ్డాడన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై మహిపాల్ రెడ్డి మృతదేహన్ని పోస్టుమాష్టం నిమిత్తం నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రి తరలించి,పోస్ట్ మాష్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని భార్య విస్లావత్ సుజాత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని గీసిన అంతర్గామ విద్యార్థులు

* విద్యార్థులకు అభినందించిన పాఠశాల ఉపధ్యాయులు



సిర్గాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం 4వ తరగతి విద్యార్థి బ్లాలకృష్ణ,7వ తరగతి విద్యార్థి మహేష్ భారత రాజ్యాంగ నిర్మాత డాబాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పునస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటాన్ని చక్కగా గీశారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు భారత్, ఉపాధ్యాయులు శివకుమార్ స్వామి అభినందించారు. అనంతరం విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వివరించారు.

## కేటీఆర్ ను కలసిన కద్లుల్ యువ నాయకుడు సిహెచ్ ప్రసాద్ రాజ్



సిర్గాపూర్ ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మం డల పరిధి లోని కద్లుల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకు డు సిహెచ్ ప్రసాద్ రాజ్ నంది నాగర్ కల్వకుంట్ల తారకరామారావ్ నివాసంలో కలవడంతో ఆప్యాయంగా దగ్గర తీసుకున్నారు. కేటీఆర్ ప్రసాద్ రాజ్ తో మాట్లాడుతూ...గ్రామ అబవృద్ధి, గ్రామ విశేషాలా గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా ఎస్సై నరేష్ జన్మదిన వేడుకలు

జహీరాబాద్, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ మండల పరిధి చీరాగ్ పల్లి ఎస్సై నరేష్ జన్మదిన వేడుకలు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఎస్ఐ దశరథ్, ఎస్ఐ నరేష్, కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై నరేష్ నిండు నూరేళ్లు మరిన్ని జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దశరథ్, తోటి సిబ్బంది, సికిందర్, గోపాల్, రవీందర్, నాయకులు రఫీయొద్దీన్, రాజీరెడ్డి జర్నలిస్ట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి రక్షణ కల్పించాలి

* కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే రవాణా చేయాలి
* మిల్లర్లు సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలి
* కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్ ను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



ప్రజాజ్యోతి మెదక్, ఏప్రిల్ 13,: వాతావరణ సమతుల్యత వర్షాభావ పరిస్థితుల నేపద్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ధాన్యాన్ని రక్షణ చర్యలు చేపట్టాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.శనివారం రోజున అదనపు కలెక్టర్ రెవిన్యూ నార్సింగ్ పి.ఎ.సి.ఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రామాయంపేట మండలం కోనాపూర్ సాయి గీత, నాగేంద్ర రైస్ మిల్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్వాహకులకు తగు ఆదేశాలు జారీ చేస్తూ వాతావరణ సమతుల్యత ఆకాల వర్షాలతో రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి తీసుకువస్తారని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేయాలని నిల్వ ఉన్న ధాన్యానికి టార్పలిన్స్ తో రక్షణ కల్పించాలని, అకాల వర్షాలతో ధాన్యం తడవకూడదని చెప్పారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని లేని పక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలు ముందుగానే ఏర్పాటు చేయడం పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.అనంతరం రైస్ మిల్స్ ను పరిశీలించి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని మిల్లర్స్ వారికి ఇచ్చిన టార్గెట్ కనుగుణంగా బియ్యం లోడ్ చేసినవి రవాణా చేయాలని ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,రైస్ మిల్లర్స్ యజమాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిజెపిలో చేరికలు



అల్లాదుర్గం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి లు అన్నారు. మండల పరిధిలో అప్పాజీపల్లి, చిల్వర్, గాండ్ల బాయ్ తాండకు చెందిన సుమారు 50మంది వివిధ పార్టీ కార్యకర్తలు, యువకులు శనివారం బిజెపిలో చేరారు. గాండ్ల భాయ్ తాండ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి కాషాయ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు విశ్వాసంగా ఉన్నారన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు చేసినా బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ ను అధిక మెజార్టీతో గెలిపించి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల రాములు, మండల ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్ఆర్కేఎస్‌కు రాజకీయాలు అవసరం లేదు



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: కార్మికులకు కార్మిక సంఘం నాయకులకు రాజకీయాలతో అవసరం లేదని బీఎన్ఆర్ కే ఎస్ 14 రంగాల కార్మిక విభాగాల తోట్ల నర్సింలు, ప్రశాంత్ తెలిపారు.శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘాల అధ్యక్షులతో కలిసి వారు మాట్లాడారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ఎంపీగా పోటీ చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ఆయన ఈనెల 14న సిద్దిపేట కొండమల్లయ్య గార్డెన్ లో కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తమకు తెలిసిందని, ఈ మీటింగ్ కు 14 రంగాల భవన నిర్మాణ రంగా కార్మికులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. బి ఎన్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం రాజకీయం చేయాలనుకుంటే చేయొచ్చు కానీ. దానికి తమ సంఘం పేరును వాడుకోకూడదని తెలిపారు. గతంలో ఎన్నడు తమ సంఘాన్ని ఏ రాజకీయ పార్టీ వాడుకోలేదని గుర్తు చేశారు. తమ సంఘం పేరు చెప్పుకొని ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్న శ్రీశైలం పై రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఉప్పలి, ఎల్లయ్య, ఎం. శ్రీశైలం, ఎల్లం, అక్తర్, లక్ష్మయ్య,శ్రీనివాస్, కిషన్, రఫిక్, రాజు, మల్లేశం, పాల్గొన్నారు.

## సమాజాన్ని నడిపించే శక్తిగా మహిళలు ఎదగాలి



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : ప్రతి మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీమతి లంక రమాదేవి అన్నారు. కొం డపాకలోని శ్రీ సత్య సాయి ప్రశాంతి నికేతనం మహిళా జూనియర్ కళాశాలను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సద్గురు శ్రీ మధుసూదనా సా యి ఆద్వర్యంలో తెలంగాణలో మహిళల జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేయడం , వారికి ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం, ఆర్థికంగా వారు నిలదొ క్కుకునే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. జూనియర్ కళాశాల స్థాయి నుం చి యూనివర్సిటీ స్థాయి వరకు కళాశాల ఎదిగేలా చేయటం వెనుకబడిన విద్యార్థులకు గొప్ప వరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో అంతరించిపోతున్న సనాతన సంప్రదాయాలను, విలువలతో కూడిన విద్యను ఈ కళాశాలలో అందించడం గొప్ప విషయమన్నారు. ఆడపి ల్లలను మంచిగా చదివించి, ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తల్లిదండ్రులు ప్రోత్సహిం చాలని, ప్రస్తుత పరిస్థితులలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. యువతులు, మహిళలు సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ, జయశ్రీ, మానస తో పాటు ఇంటెర్న్స్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పోల్కంపల్లి యాదగిరి విగ్రహావిష్కరణ



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక (కుకునూరు పల్లి): తెలంగాణ ఉద్యమకారుడిగా, ప్రజా ప్రతినిధిగా ప్రజల కోసం పాటు పడి ఇటీవల స్వర్గస్తులైన పోల్కంపల్లి యాదగిరి విగ్రహ ఆవిష్కరణ ఆదివారం ఉదయం 11 గంటలకు కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు పి.ఎన్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ తెలిపారు. పోల్కంపల్లి యాదగిరి టిఆర్ఎస్ పార్టీ ఏర్పడినప్పటి నుంచి మొదలుకొని వరుసగా 11 సంవత్సరాల పాటు కుకునూరు పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా పార్టీకి సేవలు అందించారని, తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేశారని పేర్కొన్నారు. 1998లో ఎంపీటీసీగా గెలుపొంది ప్రజల ఆదరణ పొందారని, ఉమ్మడి కొండపాక మండలంలోని అప్పటి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక నాయకునిగా, కొండపాక మండల కేసీఆర్ గా పేరు పొంది అందరి మన్నలను అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, రఘోత్తం రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి ప్రెసిడెంట్ తూముకుంట నర్సారెడ్డి, పలువురు ముఖ్య నాయకులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :కొండపాక మండలం జప్తి నాచారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు దాసరి రాజు కు టుంబాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి కుటుంబా నికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజ లను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్య క్షులు నర్సింలు, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు కిషన్, సీనియర్ నాయకులు ముస్త్యాల మల్లయ్య, యాదగిరి, రమేష్, మల్లికార్జున్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొయ్యడ వెంకటేష్



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొయ్యడ వెంకటేష్ ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి నియమించినట్లు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు తెలిపారు. శనివారం గజ్వేల్ లో నర్సారెడ్డి చేతుల మీదుగా కొయ్యడ వెంకటేష్ కి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్ట పరశురాములు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొమ్ము మల్లికార్జున్, కో ఆర్డినేటర్ చిరంజీవి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మండల సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు ప్రభాస్, దుద్దెడ గ్రామ ప్రెసిడెంట్ అఖిల్, వెలికట్ట గ్రామ శాఖ అధ్యక్షుడు పెరుగు తిరుపతి, ఉపాధ్యక్షుడు అమ్ముల కిషన్, మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అరిఫ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు త్రినేష్, సిద్ధులు, బిసి సెల్ అధ్యక్షుడు కొమురవెల్లి శీను, దర్గా గ్రామ అధ్యక్షుడు శేఖర్, ఉపసర్పంచ్ రమేష్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణానికి విరాళం అందజేత

జగదేవపూర్, ఏప్రిల్13(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వైశ్య భవనం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణానికి శనివారం ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ ఇటిక్యాల సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ స్రవంతి దంపతులు 1,18116 రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణానికి విరాళం అందజేసిన రావికంటి చంద్రశేఖర్ ను అభినందించారు చిన్న వయసులోనే సర్పంచ్ గా భాద్యతలు నిర్వహించి ఇటిక్యాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది మంచి గుర్తింపు తెచ్చుకున్న రావికంటి చంద్రశేఖర్ ఆర్ బి పి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ సేవలో తనవంతు కృషి చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని అన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ



ఝరాసంగం, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి న్యూస్ ) పార్లమెంట్ ఎన్నికల నిబంధన అనుసరించి వాహనాల తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుప్పా నగర్ మల్లన్న గట్టు చౌరస్తా రోడ్డు పై వాహనాల తనిఖీ నిర్వ హించారు. జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని ప్రతి ఒక్కరూ రవాణా శాఖ రోడ్డు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూసే బాధ్యత తీసుకుని వాహనాల్ని నడిపినట్లయితే ప్రమాదల్ని తగ్గించ వచ్చన్నారు. ఈ సందర్భంగా పలువురు వాహన దారులకు నిబంధనల విరుద్ధంగా వాహనాల్లో నగదు తదితర వస్తువులు తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాహన దారులకు పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు పోలీస్ బాల్ రాజ్, అధ్యాపకులు ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



అల్లాదుర్గం ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామ శివారులో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. శనివారం నాడు గణపతి పూజ, పుణ్య వచనం, నవగ్రహ, సర్వతా భద్ర మండల పూజ, ప్రధాన దేవత ఆవాహన పూర్వక పూజ, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీ గురు మాధవానంద సరస్వతి సమక్షంలో పూజా కార్యక్రమాలు వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## పెద్ద శంకరంపేటలో విస్తృతంగా వాహనాల తనిఖీలు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; పెద్ద శంకరంపేట్ మండలంలోని 161 రహదారి కోలపల్లి ఓల్డ్ టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల కోడ్ నేపథ్యంలో శంకరంపేట పేట ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందు కు మద్యం డబ్బులు తరలించే వారిపై నిఘా పెంచారు. శనివారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేస్తుండగా మహారాష్ట్ర నాందేడ్ నుండి హైదరాబాద్ వెళుతున్నMH26B V6111 గల వాహనంలో పులిచెర్ల పేరయ్యR/O నాందేడ్ పట్టణం ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా నాలుగు లక్షల 50 వేల రూపాయలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వాటిని డిస్టిక్ గ్రీన్ వెన్స్ కమిటీ సంగారెడ్డి నందు డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్, ఏ ఎస్ ఐ సునీత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఉత్సవాలకు పిలుపు



సిద్దిపేట ఏప్రిల్13, (ప్రజాజ్యోతి) సిద్దిపేట నియోజకవర్గం లో శ్రీరామ నవమి, పెద్దమ్మ పోచమ్మ దేవాలయాల్లో జరిగే ఉత్సవాలకు రావాలని మాజీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కి శనివారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. సిద్దిపేట పట్టణం పారుపల్లి వీధిలో లోని సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ రామాలయం శ్రీరామ నవమి ఉత్సవాలకు, చింత మడక లోని శ్రీ పట్టాభి రామాలయం లో ఉత్సవాలకు, హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ హనుమాన్ దేవాలయం, హరిప్రియ నగర్ లోని శ్రీ అభయ్ ఆంజనేయ స్వామి దేవాలయం, ఎల్లాయ్ పల్లి గ్రామం లో పెద్దమ్మ దేవాలయ, చింత మడకలోని పోచమ్మ దేవాలయం లో జరిగే ఉత్సవాలకు రావాలని ఆలయాల ప్రతినిధులు, ముదిరాజ్ కుల సంఘం ప్రతినిధులు ఆహ్వానం పలికారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట(నంగునూర్ )ప్రజాజ్యోతి: నంగునూర్ మండలం తిమ్మాయ పల్లి గ్రామం లో శనివారం మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, బాషాయ్ గూడెం లో ని పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో మాజి మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా అమ్మవార్ల దయ తో అందరం చల్లగా ఉండాలని, మనం చేసే ప్రతి కార్యం లో మంచి జరగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామ ప్రజలు హరీష్ రావు ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో జడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ సారయ్య, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ దువ్వల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయం చేస్తున్న బిజెపిని తరిమి కొడదాం

-విశ్వేశ్వర్ రెడ్డి అడ్రస్ ఇవ్వడు అందుబాటులో ఉండడు
-పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం
-అందరి భాగస్వామ్యంతోనే శ్రీరామ మందిరం నిర్మించారు.
-దేవుడిని అడ్డంపెట్టుకొని బిజెపి రాజకీయం
-అందరికీ దేవుడు ఒక్కడే దేవుడు ఎవరి సొత్తు కాదు
-రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశం కోరుతుంది
-తాండూరు నుండి 50 వేల మెజార్టీ ఇవ్వాలి
-10 ఏళ్ల బీఆర్ఎస్ అరచకాలు భరించారు
-రాష్ట్రంలో పేదల సంక్షేమ ప్రభుత్వం
- అన్ని గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం
- ప్రభుత్వ సలహాదారు చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి:
మతతత్వ బిజెపి పార్టీని తరిమి కొడదామని ప్రభుత్వ సలహాదారు చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
శనివారం రోజు తాండూర్ పట్టణ శివారులోని జిపిఆర్ఎస్ గార్డెన్లో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశాకి ప్రభుత్వ సలహాదారు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కల్వ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతాలను దేవుళ్ళను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుందని విమర్శించారు. అడ్రస్ లేని విశ్వేశ్వర్ రెడ్డి కావాలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డి కావాలో గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్య పరిచాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు భరోసా కల్పించారు.
ఎంపిక గెలిపించేందుకు మీరంతా క్షమించండి ఎల్లవేళలా కార్యకర్తకు అండగా ఉంటానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు తనవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుంది. పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు . మతాల మధ్య సిచ్చు రేపే బిజెపిని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి మోసపూరిత హామీలతో రెండు పర్యాయాలు మోసం చేసింది ఇప్పుడు మీ భవిష్యత్తు కోసం ఆలోచించండి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేంద్రంలోని బిజెపి మాయమాటలు చెప్పి దేవుళ్ళ పేరుతో మోసం చేస్తుందని విమర్శించారు. ఉన్నత చదువులు చదివింది తల్లిదండ్రుల ఆశయం కోసం రాజకీయాల మాయమాటలతో






ఇబ్బందులకు గురికావద్దని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి ఇంట్లో పండగే అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, మాజీ చైర్పర్సన్ సునీత, బూత్ స్థాయి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ తేదీ నుండి ఎస్ఏ-2 పరీక్షలు..

-మండల విద్యా అధికారి హరిచంద్ర

పరిగి, ఏప్రిల్ 13 : (ప్రజా జ్యోతి)
ఏప్రిల్ 15, 2024 నుండి ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా ఎస్ఏ-2 పత్రాలను మండల విద్యా వనరుల కేంద్రము ఎమ్మార్సీ నుండి ప్రభుత్వ పాఠశాలలకు సంభవించిన పరీక్ష పత్రాలను



ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం జరిగిందని మండల విద్యా అధికారి హరిచంద్ర తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలు మాత్రం ఎస్ఏ-2 పరీక్ష పత్రాలను రోజువారీగా పరిగి నంబర్ వన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రతిరోజు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయిని సంతకం తో కూడిన లెటర్ తో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల నుండి పరీక్ష పత్రాలను తీసుకొని వెళ్లవలసిందిగా సూచించడం జరుగుతుంది అని మండల విద్యా అధికారి ఒక హరిచంద్ర ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మండల విద్యాధికారి యు.పి.ఎస్ రంగంపల్లి, జెడ్పిహెచ్ఎస్ రూప్ ఖాన్పేట్ పాఠశాలలను సందర్శించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రెడ్డి సేవా సమితి తాలూకా నాయకులు

కొడంగల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి న్యూస్ ::
కోడంగల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో శనివారం కోడంగల్ తాలూకా రెడ్డి సేవా సమితి నాయకులు రెడ్డి సేవా సమితికి స్థలాన్ని కేటాయించి రెడ్డి సేవా సమితి భవనం



ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రం అందించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి సేవా సమితి స్థలముతో పాటు భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు సానుకూలంగా స్పందించినట్లు రెడ్డి సేవా సమితి తాలూకా అధ్యక్షులు దశరథ్ రెడ్డి, తాలూక ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డిలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి కోడంగల్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సాయి రెడ్డి, సంగాయిపల్లి బుచ్చిరెడ్డి, ఎనికేపల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోకాలి శస్త్రచికిత్సలో అధునాతన పద్ధతులు

**ప్రారంభమైన లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024**
**దేశంలోని వివిధ ప్రాంతాల సర్జన్లు హాజరు**

శేరిలింగంపల్లి,ఏప్రిల్13(ప్రజాజ్యోతి):
ఎస్.ఐ.ఎస్.ఏ. (సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంజురీ %డ% ఆర్థోస్కోపీ) 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసిన సందర్భంగా ఈ లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024 ను హైదరాబాద్లోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్లో ఏప్రిల్ 13, 14వ తేదీలలో నిర్వహించారు. ఇది వారికి ఈ విధమైన 14వ కాన్ఫరెన్స్ కూడా. ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ రంగంలో మెళకువలను




తెలుసుకునేందుకు తమ అనుభవాలను పరస్పరం పంచుకునేందుకు దీనిని ఏర్పాటు చేసారు. మోకాలి కీళ్ల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన ఈ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 400 మందికి పైగా సర్జన్లు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే రఘువీర్ రెడ్డి, డాక్టర్ అడ్రియన్ విల్సన్ (యూకే), డాక్టర్ క్రిస్టియన్ క్లే (జర్మని), భారతదేశానికి చెందిన 20 మంది ప్రముఖ సర్జన్లతో కూడిన ఎందరో నిపుణులు ఈ పద్ధతులను ఉపయోగించి సానుకూల ఫలితాలు సాధించడంలో తమ ప్రావీణ్యతలను పంచుకున్నారు. లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్లో కాలి కీళ్ల సంరక్షణలో నాన్ సర్జికల్, సర్జికల్ చికిత్సలు రెండూ ఉన్నాయి.దీనికి విరుద్ధంగా మోకాలి మార్పిడి అనే పద్దతిలో మోకాలి కీలులో దెబ్బతిన్న భాగాలను తొలగించి,వాటి స్థానంలో కృత్రిమ భాగాలను భర్తీ చేయడం జరుగుతుంది.తీవ్రమైన ఆర్థరైటిస్ ఉన్న రోగులకు మోకాలి కీళ్ల మార్పిడి ఒక ఎన్నుకోబడిన ప్రక్రియ.అయితే చురుకైన జీవనశైలి గల యువ రోగులు,ఇంకా 55 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు మోకాలి మార్పిడి లో వాడే కృత్రిమ భాగాల అధిక అరుగుడల వల్ల శస్త్రచికిత్స విఫలం అయ్యి ఇబ్బంది పడతారు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి మోకాలి మరమ్మత్తుపై దృష్టి పెట్టాలి. రీఅలైన్మెంట్ ఆస్టియోటమి, మెనిస్కస్ (జాయింట్ స్పాంజ్),లిగమెంట్, కార్టిలేజ్ శస్త్రచికిత్సల వంటి అధునాతన పద్ధతుల ద్వారా దీనిని సాధించవచ్చు.

మోకాలిని కాపాడటానికి సర్జరీ టెక్నిక్
హై టిబియల్ ఆస్టియోటమీ (హెచ్. టీ. ఓ.) అనేది ఒక శస్త్రచికిత్సా ప్రక్రియ. దీనిలో మోకాలి కీలు క్రింద ఉన్న షిన్ ఎముకను కత్తిరించడం ద్వారా వంకర కాలును నిటారుగా చేసే లక్ష్యంతో మోకాలి కీలు యొక్క అరిగిపోయిన భాగం నుంచి మోకాలి కీలు యొక్క మంచి భాగానికి కొంత శరీర బరువును బదిలీ చేయడం జరుగుతుంది. ఇది మోకాలి కీలు అరిగిన భాగం నుంచి నొప్పిని తగ్గిస్తుంది,మెకానికల్ రీఅలైన్మెంట్, లోడ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా సహాయపడుతుంది. ఈ హెచ్. టీ. ఓ.అనేది పాక్షికంగా దెబ్బతిన్న మోకాలికి రక్షణ ఇస్తుంది.దీనితో మోకాలి మార్పిడి అవసరం కొంత కాలం వాయిదా వేయవచ్చు, లేదా నివారించవచ్చు కూడా. కొన్నిసార్లు సమస్య ఉన్న ప్రదేశాన్ని బట్టి, మోకాలి కీలుకి కొద్దిగా పైన,తొడ ఎముక మీద ఈ శస్త్రచికిత్స చేయబడుతుంది.

# రూ 3కోట్ల 54 లక్షల నిధులతో మంచినీటి సమస్య పరిష్కారం

-రాష్ట్ర వ్యాప్తంగా రూ 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు
-మంచి నీటి స్వచ్ఛతను గుర్తించేందుకు క్లోరోస్కోప్ కిట్లు
-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

తాండూర్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :
జిల్లావ్యాప్తంగా రూ 3కోట్ల 54 లక్షల నిధులతో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. 54 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులను అందుబాటులోకి తెచ్చామన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా 23975 గ్రామాలకు 37వేల 2 ఓహెచ్ఎస్ఆర్ ల ద్వారా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటిని





వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నదిలో ఏర్పాటు చేసిన మంచినీటి పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. అనంతరం కాగ్న నది పంప్ హౌస్ దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్నారు. అలాగే మంచి నీటి స్వచ్ఛతను గుర్తించేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లు పంపిణీ చేయడం జరిగినది అన్నారు. తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవిలో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైందని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాగ్న నదిలోని ఇంటెక్ వెల్ నుండి కొడంగల్ , యాలాల మండలల్లోని గ్రామాలకు మంచి నీరు అందించడం కోసం 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్ , 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద చెప్పడానికి జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు రూ 3కోట్ల అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేసవిలో ప్రజలెవ్వరికి కూడ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టామన్నామన్నారు . ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలతో పనిచేయాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. అంతే కాదు చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పునరుద్ధరించడం జరుగుతుందని పేర్కొన్నారు . అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ప్రజలకు మంచి నీళ్లు అందించడం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఓహెచ్ఎస్ఆర్ క్లోరినేషన్ చేసి పరిశుద్ధమైన మంచినీటిని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. తదనంతరం పరిగి మండలం రాఘవపూర్ 135 ఎమ్.ఎల్.డి నీ సందర్శించి ఏఏ గ్రామాలకు త్రాగునీరు చేరుతున్న విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పర్యటనలో పలు శాఖల అధికారులు మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఎస్ఈ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు బాబు శ్రీనివాస్ , చల్మారెడ్డి, వెంకటరమణ, జెడ్పి సీఈఓ సుధీర్, డిపిఓ జయసుధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ముందడుగు..

**ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**
**మక్తగూడలో కుమ్మరి బాలరాజ్ టీ పాయింట్ ప్రారంభించిన ఎంపీపీ**

కొత్తూరు ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)
స్వయం ఉపాధితో ముందడుగు వెయ్యాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్





నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని మక్తగూడలో కుమ్మరి బాలరాజ్ టీ పాయింట్ ను ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రవి నాయక్,రాందాస్ నాయక్,తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, రాములు గౌడ్,రాజు గౌడ్, బోకుల రాజు,దయ్యాల మల్లేష్,బోకుల శ్రీరాములు, శంకర్ నాయక్,మైపాల్ రెడ్డి, దయ్యాల పండు,వెంకటేష్ గౌడ్,నరేందర్,గుండు అంజనేయులు,శివరాజ్,కట్ట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే...

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం...
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

కూకట్ పల్లి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :
దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్పల్లి



ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలాజీనగర్ డివిజన్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ని గెలిపించుకుందామని, ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, పాతూరి గోపి, పవన్, డాక్టర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

షాద్ నగర్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో విద్యార్థినిలకు కంటి పరీక్షలు

నందిగామ, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):
ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కంటి దృష్టి లోపం రాకుండా ఉండాలంటే విటమిన్ ఏ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. షాద్ నగర్ డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బూర్గుల ఏరియా కమ్మదనం గ్రామం దగ్గరలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో శనివారం 253 విద్యార్థినులకు ఆప్తాల్మిక్ ఆఫీసర్ జే.శ్రీహరి కంటి పరీక్షలు నిర్వహించారు. 17 మంది విద్యార్థినులకు కళ్ళ అద్దాలు అవసరమని గుర్తించి, వారికి కంటి అద్దాల కొరకు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు డాక్టర్ వివరించారు. అనంతరం డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ప్రతి ఒక విద్యార్థిని వారంలో రెండుసార్లు తప్పనిసరిగా తల స్నానం చేయాలి అని, రోజుకు రెండుసార్లు ఉదయం, రాత్రి భోజనం తరువాత బ్రష్ చేయాలి అని, ప్రతిరోజు స్నానం చేసి ఉతికిన దుస్తులు ధరించాలి అని, వారమునకు ఒకసారి చేతి వేళ్ళ గ్రోలు కత్తిరించుకోవాలి సూచించారు. కంటి దృష్టి లోపం రాకుండా ఉండాలి అంటే విటమిన్ ఏ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. క్యారెట్లు, ఆకుకూరలు , ఉడకబెట్టిన గుడ్లు మరియు పాలు బాగా తీసుకోవాలని విద్యార్థులకు వివరించారు. అమ్మాయిలు అందరూ రుతుస్రావం సమయంలో ఉదయం సాయంత్రము కొత్త పాడ్స్ ఉపయోగించాలని




తెలియజేశారు. విద్యార్థులు మార్కులు తక్కువ వచ్చిన వారు బాధపడకుండా, తదుపరి పరీక్షలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం కోసం ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు అందరూ కూడా శారీరకంగా, మానసికంగా ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ జయ శ్రీహరి, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, ఆర్.బి.ఎస్.కే టీం ఫార్మసిస్ట్ అన్నపూర్ణ , ఏఎన్ఎం సునీత, ఇన్చార్జి ప్రిన్సిపల్ హేమలత , రెసిడెన్షియల్ స్కూల్ స్టాఫ్ నర్స్ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర కల్పించాలి..

- తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం
- రైతులను ఇబ్బంది పెట్టవద్దు - టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మల్కాపూర్, బద్దిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్ది పెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది.. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్కాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద సేవలు అనుసరణీయం

- రామగుండం ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు అనుసరణీయం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన 25వ వర్ధంతి కార్యక్రమానికి రాజ్ ఠాకూర్ హాజరైబెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ గడ్డం వివేక్, రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ టిపిసిసి కార్యదర్శి కల్వ లింగస్వామి తో కలిసి శ్రీపాద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోపాటు ఉమ్మడి రాష్ట్రం తో పాటు పార్టీకి అనేక సేవలు అందించారన్నారు. శ్రీపాద రావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు మహంకాళి స్వామి, నాయిని ఓదెల, బొమ్మక శైలజ, రాజేష్, గుమ్మడి రవి, తాళ్లపెల్లి యుగంధర్, ఎం డి యాకూబ్, ఫజల్ బేగ్, కోటేశ్వర్, నాయిని మల్లేష్, కళ్యాణి సింహాచలం, కొప్పుల శంకర్, ఎండి ముస్తఫా, గట్ల రమేష్, దాసరి ఉమాదేవి, సాంబమూర్తి, జనక్ ప్రసాద్, వెంకట్రావు, నర్సింహారెడ్డి, ధర్మపురి పాల్గొన్నారు.

## శ్రీపాదరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి స్వర్గీయ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు మన మధ్యలో లేకపోవడం భాదకరమని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి శ్రీపాద రావు గారికి విడదీయలేని అనుబంధం ఉందని, వారిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మినపల ప్రకాష్ రావు అంతటి అన్నయ్య గౌడ్ శ్రీగిరి శ్రీనివాస్ సాయిరి మహేందర్ చిలుక సతీష్ కల్లెపల్లి జానీ సంతోష్ రావు అబ్బాయి గౌడ్ పడాల రాములు దున్నపోతుల రాజయ్య నృతారి శ్యామ్ కుమార్ కిషోర్ కోటగిరి రమేష్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)** మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో అజాతశత్రువు స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 25వ వర్ధంతిని మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి ధుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, ఐ ఎన్ టి యు సి నాయకులు వెంకట్రావు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేను రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయం చేస్తా

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**మంథని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లా మంథని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవ సంఘం, పట్టణ బ్రాహ్మణ బంధువులు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నేను ఒక రాజకీయ నాయకుడిని, రాజకీయాల్లో ఉన్నానని, మంచి పనుల కోసం తప్పకుండా రాజకీయం చేస్తానని అన్నారు. తన తండ్రి మృతి చెందిన నాటి నుంచి నేటి వరకు 25 సంవత్సరాల కాలంగా మాకు మా కుటుంబానికి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై, నా కుటుంబం పై ఎన్ని రకాల దూషణలు చేసిన ప్రజాసేవలో అలాంటివి పడాల్సి వస్తుందని వాపోయారు. తాను మర్డర్లు చేయడానికో ఇతరులను కొట్టడానికో నా శక్తిని ఉపయోగించలేదని తెలిపారు. నాకు ఓటు వెయ్యని వారు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. నేను ఒక టీచర్ ను కాదు, ఫిలాసఫర్ ను కాదు, రాజకీయ నాయకున్ని తప్పకుండా రాజకీయాలు చేస్తా అని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో తనతో పాటు కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ప్రతి ఒక్కరం చట్టం పరిధిలో ముందుకు పోవాలని సూచించారు. మంథని నియోజకవర్గ నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందానని, నేటికీ మా తండ్రి అడుగుజాడల్లో నడవలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మా తండ్రి ప్రేమ, వాత్సల్యాన్ని పంచారని, అలా మా తండ్రి అడుగుజాడల్లో నడవడానికిప్రయత్నిస్తున్నానని అన్నారు. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం తనతో పాటు తన కార్యకర్తలపై అనేక కేసులను పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. కానీ ఈ రాష్ట్ర ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. ఈ ప్రాంతం మంథని ముద్దుబిడ్డగా మంత్రి పదవిని చేపట్టానని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీలో తనకు మంత్రి పదవి దక్కిందని తెలిపారు. నేను చెప్పే మనిషిని కాదని, పనులను చేసి చూపించే మనిషినని ఆయన అన్నారు. తాను చిన్నప్పటి నుంచి అధికారంను చూస్తున్నానని, మంథని ప్రజల ఆశీర్వాదం తో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశంతో రాష్ట్రంలో మంచి నాయకునిగా ఉంటూ ప్రజాసేవలో తరిస్తానని అన్నారు. ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదం ఉండాలని రాజకీయంగా నాపై ఎంతో మంది బురద చల్లుతారని, దాని ఎదుర్కోవడం నా బాధ్యత అని అన్నారు. మంథని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం కోసం తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అతి క్లిష్టంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లడానికి నాతో పాటు సహచర మంత్రులంతా కలిసి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నీటి కోసం అనేక ప్రయత్నాలను చేస్తున్నాం. శ్రీ పాద ఎల్లంపల్లి నుంచి మంథని, ముత్తారంకు రెండు టీఎంసీల నీటిని, రాబోయే కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకుంటే, మంథని పెద్దపల్లి ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐదు సంవత్సరాల కాలంలో పత్తిపాక రిజర్వాయర్ ను భగవంతుని ఆశీస్సులతో కడతామని తెలిపారు. నేను ప్రభుత్వంలో ఉన్నాను, ఎవరికైనా చెడు చేయాలంటే నిమిషం పట్టదు, అది నా ధర్మం కాదని తెలిపారు. చిన్ననాటి నుంచి అధికారంలోనే ఉన్నాం. కొంతమందికి జీవితాంతం అధికారం ఉంటుందని ఆలోచనలు చేస్తారు. అధికారం ఉంటే పదిమందికి మేలు చేయాలని సూచించారు. అధికారం అందరికీ రాదు కొంతమందికి లభిస్తుంది. మంథని సరస్వతి కేంద్రం. ఈ ప్రాంత ముద్దుబిడ్డగా మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తాను. మంథని ప్రజల ఆశీర్వాదముతో ఈ రాష్ట్రానికి 40 వేల కోట్ల పెట్టుబడులను తీసుక రాగలిగామని అన్నారు. చట్టాన్ని నమ్ముకుని చట్టం పరిధిలో తప్పకుండా రాజకీయం చేస్తానని హితవు పలికారు.

## జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు నోటీసులు జారీ



**మంథని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి ,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కు మంథని పోలీసులు నోటీసులు జారీ చేశారు. గత నాలుగు రోజుల క్రితం సాగునీరు లేక ఎండిన పంటలకు నష్ట పరిహారం అందించాలని, వరి పంటకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ తో మంథని ప్రధాన చౌరస్తాలో రైతుల పక్షాన నిరసన దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో మంథని పోలీసులు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు.

## హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తాం

- కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుక టిఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ జనగామ, 12వ డివిజన్ విఠల్ నగర్ లో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ ఐకేపీ సెంటర్ వద్ద రైతులను కలుసుకొని వారిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం క్వింటాల్ కు రూ. 500లు ఇవ్వాలని, మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి వారి అకౌంట్ లో రూ. 2500 లను జమ చేయాలని , లేనిపక్షంలో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను మహిళలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకుండా ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేసే కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంతుందని భరోసానిచ్చారు. కొప్పుల ఈశ్వర్ ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం ఇచ్చి ఎంపీ గా గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

## నేడు జరిగే కాంగ్రెస్ నిరసన దీక్షకు తరలిరావాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి):** 10 ఏళ్లు బిజెపి తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేపట్టనున్న నిరసన దీక్షకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల బ్లాక్, మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నఇట్టి దీక్షకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, కెకె మహేందర్ రెడ్డి, ప్రణవ్ బాబులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

# గంగనాల రైతన్నలకు సాగునీటి కష్టాలు

- పంటల రక్షణకు రైతుల శ్రమదానం
- నిరంతకపోతే పంట చేతికి రావడం కష్టమే మరి






**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి) :** నిత్యం జలకల సంతరించుకున్నగంగనాల ప్రాజెక్టు కలతప్పి నేడు వెల వెల బోతుంది. కాగ గోదావరి జలాలతో బీడు భూముల ను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్వం 1959లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులోని గోదావరి నదిపైన సుమారు రెండు మీటర్ల వెడల్పు, 2.5 మీటర్ల ఎత్తుతో అడ్డుగోడ (మత్తడి) నినిర్మించారు. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఆరుగ్రామాలకు చెందిన దాదాపు 2500 హెక్టార్ల వ్యవసాయభూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ నీటిపారుదల పథకానికి రూపకల్పన చేశారు. నిరంతరం నిండు కుండలా తొణికిస లాడుతూ ఆయకట్టు రైతుల పాలిట కల్పతరువుగా ఉండి ఈ ప్రాజెక్టు ప్రసిద్ధిగాంచింది. అయితేమూడు, నాలుగేండ్లుగా వర్షపాతం ఎక్కువగా నీరు వచ్చిన స్టోరెజీ లేక పోవటం తో దిగువకు నీరు పోయి నేరుగా గోదావరీ నదిలోకీ చేరుతుంది. ఇటీవల భారీ వర్షాలు కురువడం, గోదావరి ఉధృత ప్రవాహంతో వరదనీటి చేరికతో నిండు కుండను తలపించిన ఖరీఫ్ లో మంచి పంటలు పండగా రైతులు **ఆనందోత్సవంలో ఉండగా రభిలో గంగ నాల ప్రాజెక్టు వెల వెల బోవటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు దీంతో వేములకుర్తి గ్రామ** అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో 17 సంఘం లకు చెందిన సభ్యులు, రైతులు ఎగువన ఉన్న మైసమ్మ మూల, తునికీ దోరం వద్ద రాతిగోడ, గడ్డి తో గంగనాల ప్రాజెక్ట్ కు నీ రు తెచ్చె పనీలో శ్రమదానం చేశారు. అంతె కాకగంగనాలప్రాజెక్ట్ తలుపు తుప్పు పట్టి పైకి లేవలేని స్థితిలోఉండటం సంబంధిత, నీటి పారుదల అధికారులు పర్యవేక్షణ లేక పోవటం ఓ వైపు రైతుల పాలిట శాపంగా మారీగంగ ప్రాజెక్ట్ క్రింద ఇప్పటికే వేసిన వరి పంట పోలాలు ఎండీ పోయే పరిస్థితి వచ్చింది. ఎగువన జగిత్యాల జిల్లా మూలరాంపూర్-నిర్మల్ జిల్లా పోన్ కల్ గ్రామ శివారు లో నిర్మించిన సదరు మాటు బ్యారేజీ నిర్మాణ కాంట్రాక్టు దారులు గంగనాల మాటుకాలువకు వచ్చే పాయ లో రాళ్లు చదును చేయటం తో అయకట్టు క్రింద ఉన్న ఇబ్రహీంపట్నం మండలం లోనీ వేములకుర్తి, యామపూ ర్, ఫకిర్ కోండపూ ర్, మల్లాపూర్ మండలం లోనీనడీకుట, మొగిలిపెట్, ఓబులపూర్, సంగెం శ్రీరాం పూర్, దామరాజ్పల్లి, వాల్గోండ అయకట్టుకు నీరు అందటం కష్టం గా మారింది రైతులు విడుతల వారిగా గంగనాల కు నీరుతెచ్చె యత్నం చేయక కష్టాలు తప్పటం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి అయకట్టు ఇక్కడ నన్ను తీర్చాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేక ఎండిన కాలువ - అందుగుల నాగేష్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేములకుర్తి**

గంగనాల మాట కాలువ సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేక కాలువ గేటు పైకీ,క్రిందకు లేవటం లేదు ప్రస్తుతం ఎండకాలం పోలాలు వేశాం నీరు పంటలకు అందక పోవటంతో కాలువలో నీ రు లేదని శ్రమదానం చేసి నీరు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాం.

**గంగనాల ప్రాజెక్ట్ నీరే మా పోలాలకు ఆదారం**

**కుంచాల రాజం... రైతు వేములకుర్తి**

గ్రామం లో అదిక సంఖ్య రైతుల పొలాలకుగంగనాల ప్రాజెక్ట్ కాలువనే అధారం ప్రస్తుతంకాలువలో నీరులేక పోవటంతో ఎండకాలం పంటలు ఎలాగో అని అవేదనచెందుతున్నమన్నారు. సంఘుల వారిగా వెళ్ళి పంటలకు నీరు తెచ్చె ప్రయత్నం చేస్తున్నమన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

- కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి




**కరీంనగర్, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి):** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతిని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా, ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశాడని, ప్రజా సమస్యల మీద అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న శ్రీధర్ బాబు పలు పదవులను చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచినారని అన్నారు. శ్రీపాద రావుని ఆదర్శంగా తీసుకొని మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఉన్న శ్రీపాద రావు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. స్నేహశీలి, మృదుభాషిగా పేరున్న శ్రీపాద రావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తు, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్ ,మాదాసు శ్రీనివాస్, షహిన్నా, ఎజ్రా, గడప అజయ్, మంద మహేష్, గన్ను మహేందర్ రెడ్డి, స్వప్న శ్రీ, సిరికొండ శివప్రసాద్, దిండిగాల మధు ,మూల జైపాల్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్,, నదీమ్, బాసెట్టి కిషన్ ,మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత ,పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, ఆసిఫ్, అక్బర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోని కాంట్రాక్టర్..

## చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు..

## అశీల కాంట్రాక్టును రద్దు చేయాలని కలెక్టర్ ను కోరుతున్న స్థానికులు..

భద్రాచలం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి
భద్రాచలం పట్టణంలో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులనే లక్ష్యంగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అశీల కాంట్రాక్టర్ పైన మరియు ఆ కాంట్రాక్టర్ ని ప్రోత్సహిస్తూ, అక్రమ దందాకి ఊతమిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం పట్టణవాసులు మరియు రామభక్తులు అనేక మార్లు ఫిర్యాదులు,విజ్ఞప్తులు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరు పై అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు.

నిబంధనలకు పాతర

పట్టణంలోనికి ప్రవేశించే వాహనాలకి అశీలు వసూలు చేయుట కొరకు సంవత్సరానికి ఒకసారి పంచాయతీ కార్యాలయం నందు పాట నిర్వహిస్తారు.
ఈ సంవత్సరానికి పాట ముగిసి 20 రోజులు అవుతున్న నేపథ్యంలో మళ్లీ పాట నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ ఉన్న పరిస్థితుల్లో పాటను నిర్వహించకుండా గతంలో ఉన్న పాట దారుడికి మూడు నెలలు కొనసాగింపుగా ఎవరికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని కాంట్రాక్ట్ ని కొనసాగిస్తూ భద్రాచలం పంచాయతీ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో పెద్ద ఎత్తున వ్యతిరేకత



వచ్చిన నేపథ్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కల్పించుకొని పలుమార్లు నిబంధనలకు విరుద్ధంగా దేవాలయానికి వచ్చే భక్తులను మాత్రమే టార్గెట్ చేస్తూ చేసే వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిందిగా పంచాయతీ ఈవో కి సూచించిన కానీ ఆ దిశగా ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ కి తనకి ఉన్న ఒప్పందంలో భాగంగా శ్రీరామనవమి కి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటం వలన ఇష్ట రీతిన దోచుకోమని లైసెన్స్ ఇచ్చినట్లు పలు విమర్శలకు తావు ఇస్తున్న పరిస్థితులు పట్టణంలో చోటుచేసుకుని ఉన్నాయి. దీనికి సాక్ష్యమే పట్టణంలో ఎక్కడపడితే అక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసి, దేవాలయానికి వచ్చే వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేసి వసూళ్ల పర్వానికి తెర లేపడం నిత్య కృతిగా మారింది.

పట్టణంలోకి ప్రవేశించిన వాహనాలను ఆపే హక్కు లేదు.

వాస్తవానికి పంచాయతీ వారు పాట పడుకున్న తర్వాత ఎక్కడ వసూలు చేయాలి? ఎంత వసూలు చేయాలి? దానికి సంబంధించిన పార్కింగ్ స్థలం చూపించి, అక్కడనే వసూలు చేయాలి అనే నిబంధనల కు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పత్రాన్ని విడుదల చేసినప్పటికీ , దానిని ఆచరించకుండా, ఆ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకుండా, నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారి యొక్క ఒంటెద్దు పోకడలను గమనిస్తూ కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విచారం వ్యక్తం చేస్తున్న స్థానికులు మరియు తక్షణమే జిల్లా కలెక్టర్ కలగజేసుకొని అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై మరియు అందుకు ప్రోత్సహిస్తున్న స్థానిక పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సమిష్టి కృషితో బలరాముడిని గెలిపిద్దాం

ప్రచారం షురూ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

చర్లకు మెడికల్ కాలేజీ తీసుకొస్తానని హామీ

ఓడిపోతే బూడిదే మిగులుతుందన్న పొదెం వీరయ్య

గతంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసిన బలరాం నాయక్

బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసింది

చర్ల, 13 ఏప్రిల్, ప్రజాజ్యోతి :
కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి పార్లమెంటుకు పంపే విధంగా నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహించాలని కోరారు. అధికారంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని ఓడిపోతే బూడిదే మిగులుతుందని అన్నారు. మహబూబాబాద్



పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో ఎంపీగా పని చేసినప్పుడు భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుండి ఎన్నో నిధులు తీసుకువచ్చి రహదారులు, వంతెనలు, కళాశాలలో ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నించానని రానున్న ఎన్నికలలో మళ్లీ తనను గెలిపిస్తే ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలానికి మెడికల్ కాలేజ్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేపర్ లీకేజీల పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నట్టేట ముంచిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా మారుస్తానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా సఫలీకృతమైందని తెలిపారు. ఉత్తుత్తి హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేతకాదని మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్ వాదుల లక్షణమని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల కరపత్రాలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరాల రవికుమార్, పార్లమెంటు ఎన్నికల భద్రాచలం నియోజకవర్గ సమన్వయకర్త సత్యనారాయణ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవికుమార్, చీమకుర్తి వీరభద్రం, చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, యువ నాయకులు సుందరి సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోడి చలపతి, జడ్పిటిసి ఇర్పా శాంత, వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి, ఎంపీటీసీ మడకం పద్మజ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మేడిచర్ల వీరకుమార్, ఆవుల పుల్లారావు, అల్లి విద్యాసాగర్, భద్రాచలం డివిజన్ యూత్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చీమకుర్తి సాయి చరణ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పందాల సరిత, భద్రాచలం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే వసీమా, ఎస్కే హసీనా, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయ తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్చండి సారూ

చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గత పదేళ్లుగా ఒకే వ్యక్తి ఉండడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఈ పదేళ్లలో పార్టీకి చేసిందేమీ లేదనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం వేదికగా ఈ అసంతృప్తిని వెళ్ళగక్కారు. కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ నాయకుడు తాటి రామకృష్ణ మరొక అడుగు ముందుకు వేసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతుండగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్చాలని, ఆయన వల్ల పార్టీకి ఒరిగిందేమీ లేదని చెబుతుండగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అతడికి సర్ది చెప్పి ఆ వ్యవహారాన్ని అంతటితో ముగించారు. నియోజకవర్గంలోని భద్రాచలం, దుమ్ముగూడెం, వాజేడు మండలాలకు నూతన అధ్యక్షులను నియమించిన పార్టీ అధిష్టానం చర్ల మండలానికి అధ్యక్షుడిని నియమించడంలో తాత్సర్యం ఎందుకు చేస్తుందని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధ్యక్ష పదవికి ఇప్పటికే ముగ్గురు నాయకులు రేసులో ఉండగా ఇటీవల కాలంలో మండల అధ్యక్ష పదవి గిరిజనులకే ఇవ్వాలనే డిమాండ్ వినపడుతోంది.

## శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన

### ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి :
మండల పరిధిలోని హైదర్ సాయి పేట గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,





సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి పొంగులేటి కి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ పూజారి బానోత్ నాగ్య సాదు నాయక్, బానోత్ సిమ్లా నాయక్, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ మంగీలాల్, జడ్పిటిసి బెల్లం శ్రీను, మండడి ఇజ్రాయిల్, పోట్ల కిరణ్, ఇస్లావత్ రవి, మద్దినేని మధు, తాటికొండ కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల, రిటైర్డ్ టీచర్ మక్తల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, సిరిగద్దె ఉపేందర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్, సోషల్ మీడియా నాయకులు దూదిమెట్ల వెంకట్, షేక్ ఖాదర్ బాబు, షేక్ కళామీ, బానోత్ దేవల, బానోత్ సూర్య, భూక్య శంకర్, దాసరి భద్రయ్య, షేక్ ఖాదర్ బాబు, భూక్య వెంకట్రాం, భూక్య శౌరి భాయ్, భూక్య విజయ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయాం.. ఆదుకోండి

### మొక్కజొన్న రైతుల రోదన

ప్రజాజ్యోతి,ఏన్కూరు ఏప్రిల్ 13:
ఓ విత్తన కంపెనీ డీలర్ మాయ మాటలు నమ్మి మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన తమను ఆదుకోవాలని పలువురు రైతులు అధికారులను వేడుకొన్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కాలినీ నాచారం గ్రామానికి చెందిన యోహాను, వీరన్న ,నరసింహారావు తదితర రైతులు మొక్కజొన్న సాగు చేశారు.ఓ విత్తన కంపెనీ డీలర్ హనుమంతరావు వీరికి నకిలీ మొక్కజొన్న విత్తనాలను అంటగట్టాడు. మొక్కజొన్న సాగులో అధిక దిగుబడులు వస్తాయని రకరకాల మాయమాటలు చెప్పాడు. ఆయన మాయమాటలను నమ్మిన రైతులు మొక్కజొన్న సాగు చేశారు.70 రోజులు అవుతున్నప్పటికీ ఎదుగుదల లేకుండాపోయింది. ఈ విషయాన్ని డీలర్ హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లారు, సమాధానం చెప్పకపోగా ఇష్టం వచ్చినట్లు తిట్టాడని రైతులు ఆరోపించారు. నకిలీ విత్తనాలను అంటగట్టి నష్టపరిచాడని వాపోయారు. విషయాన్ని వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టపోయిన తమను ఆదుకోవాలని, న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.



## జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేస్తా.

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు.

ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)
మే 13న జరిగే లోక్సభ ఎన్నికల్లో మరొకసారి జిల్లా ప్రజలు నన్ను గెలిపిస్తే జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.శనివారం ముదిగొండ నవతేజ ఫంక్షన్ హాల్ లో ఎంపిపి సామినేని హరిప్రసాద్ అధ్యక్షతన పార్టీ ముఖ్యకార్యకర్తలు విస్తృత సమావేశం జరిగింది.ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఖమ్మం టూ, సూర్యాపేట రోడ్డు,కోదాడ టు కొరవి నేషనల్ హైవే రహదారి మార్గంలో రైతుల సౌకర్యార్థం అండర్ పాసులు మంజూరు చేయించానన్నారు.జిల్లాలో అనేకమైన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు





అందించమన్నారు.పార్లమెంటులో జిల్లా ప్రజల సమస్యల కోసం అనేకసార్లు తమ వానిని వినిపించానన్నారు.మరొకసారి అవకాశం ఇస్తే అందరికీ అందుబాటులో ఉండటంతో పాటు జిల్లా ప్రజల సంక్షేమానికి పాటుబడతానన్నారు. బిఆర్ఎస్ హయాంలో ప్రజా అభివృద్ధి మరింత వేగంగా జరిగిందన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలు వేసిందన్నారు.అన్ని రంగాల ప్రజానీకానికి సంక్షేమాన్ని అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనన్నారు.మాజీ ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ, అమలు చేయలేదన్నారు.కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు,మహిళలకు పథకాలు అందించడంలో వైఫల్యం చెందిందన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి,లింగాల కమల్ రాజు,పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకట్ గౌడ్,నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్,బంక మల్లయ్య,బత్తుల వీరారెడ్డి,పచ్చా సీతారామయ్య,తోట ధర్మారావు, ఎస్కె ఖాజా,పాము సిల్వరాజు,మోర పాపారావు, కోడె బాబు,నారపోగు కిరణ్,అడపా నాగేందర్, జాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:
మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీ ఆజాద్ నగర్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పొడుగు రాంబాబు, ఆంజనేయులు కలిసి ఆ ప్రాంతంలోని సుమారు ఎకరంన్నర పైగా అటవీ శాఖకు సంబంధించిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ దాస్యం ప్రమోద్ కుమార్, ఆ ప్రాంతవాసులు



ఆరోపించారు. శనివారం కబ్జా చేసిన స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 603 క్రిందికి వచ్చే ఈ స్థలంలో నూతన పంచాయతీ భవనం నిర్మించేందుకు స్థానిక సర్పంచ్ పాయ స్వాతి ప్రయత్నించగా, అటవీశాఖ అధికారులు అడ్డుకొని ఈ స్థలం అటవీశాఖ సంబంధించిందని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని తెలిపారన్నారు. సర్పంచ్ భర్త ఆంజనేయులు, మరో కాంగ్రెస్ నాయకుడు రాంబాబులు కలిసి ఈ స్థలం మాదంటూ రాత్రికి రాత్రి జెసిబి పెట్టి చదును చేశారన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్ ను సైతం ధ్వంసం చేశారన్నారు. రాంబాబు తాను మీడియాలో పనిచేస్తున్నానని నాకు అందరు అధికారులు తెలుసునని, ఎమ్మెల్యే అయితే మా పక్షానే ఉంటున్నాడని స్థానికులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అసలు రాంబాబు ఏ మీడియాలో పని చేస్తున్నారో కూడా అధికారులు తేల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కబ్జా విషయమై అటవీ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. నివాస ప్రాంతాల మధ్య ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి ఇంటి స్థలాలు, సొంతిల్లు లేని పేద ప్రజలకు పంచిపెట్టేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## భార్యను గొడ్డలి, వేట కొడవలితో నరికిన భర్త

అర్ధరాత్రి 12హాగంటలహామధ్యలో ఘటన
నిందితుడిని అదుపులో తీసుకున్న పోలీసులు
బసవపురంలో చోటుచేసుకున్న పరిస్థితి

చింతకాని, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):
కట్టుకున్న భార్యను గొడ్డలి వేట కొడవలతో అతికిరాతకంగా నరికి దాడి చేసిన ఘటన చింతకాని మండల పరిధిలో బస్వాపురం గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా చింతకాని మండలం బసవపురం గ్రామంలో రసపుత్ర ముత్తారావు కులం ఎరుకల లారీ డ్రైవర్ అనే వ్యక్తి అతని భార్య





ముత్తారపు లలిత 32 సంవత్సరాలు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది అన్న అనుమానంతో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో గొడ్డలి వేటకొండలతో అతి కిరాతకంగ దాడి చేయడంతో పరిస్థితి విషమంగా మారింది దీంతో భయంతో వారి కులస్తులకు చెందిన కొందరికి ముత్తారావు అనే వ్యక్తి సమాచారమిచడు వాళ్లు కులం వారు వచ్చి 108 కి ఫోన్ చేసి లలితను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడినుండి పరిస్థితి విషమంగా ఉండటంలో ప్రైవేట్ హాస్పిటల్లో అడ్మిట్ చేస్తే అక్కడ కోమాలో ఉన్నది హైదరాబాద్ వెళ్లాల్సిందే అని వైద్యులు తెలిసి చెప్పడంతో ఆర్థిక స్తోమత లేని వారి కుటుంబీకులు ఉక్కిరిబిక్కిలాడుతూ అదే ఆసుపత్రిలో చికిత్స చేయమని వైద్యులను కోరుకుంటున్నారు లలిత బంధువులు తెలిపిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రసపుత్ర ముత్తారావుహా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల మీరా తెలిపారు.

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ముదిగొండ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూలక్ష్మీపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని టీఎస్ యుటిఎఫ్ సీనియర్ కార్యకర్తరాలు మైత్రి ఆవిష్కరించారు.అనంతరం యుటిఎఫ్



జిల్లా కార్యదర్శి పి సురేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ వంటి లక్ష్యాలతో గత నాలుగున్నర దశాబ్దాలుగా ప్రభుత్వ విద్యారంగం,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన నాటినుండి గొప్పలు చెప్పుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పాలకుల తొత్తులుగా మారి ఉద్యోగ ఉపాధ్యాయులను బిచ్చగాళ్ళగా మార్చారన్నారు.
అలాంటి పరిస్థితుల్లో మరోవైపు భావ సారూప్యత గల ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలును కలుపుకొని ఉద్యమాలుకు ఒక దిక్సూచిగా నిలిచి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఉద్యమాలే ఊపిరిగా, రాజీలేని పోరాటం చేస్తూ యుటిఎఫ్ బలమైన సంఘంగా నిలబడిందని సురేష్ అన్నారు.
ఈకార్యక్రమంలో చిరుమర్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్వికె ప్రసాద్,యుటిఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శి వి రాంబాబు,బి కోటేశ్వరరావు, కార్యదర్శులు జి.బాబు,జె జ్యోతి,ఎస్కె జహీర్,బి కిషన్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి కోటేశ్వరరావు,కె నాసరయ్య,ఎన్ రంగారావు, సునీత,ఉషాకుమారి,పద్మావతి,అరుణాదేవి, మాధవి,హర్షిత తదితరులు పాల్గొన్నారు.

